DEPT. OF PUBLICITY & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORD
FILE COPY

స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

101396

సంపుటి: 14 సంచిక: 103 :: హైదరాబాద్, శనివారం 22 - 4 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

కరీంనగరం పంచాయతీ సమితి ఎన్నికలు

అధ్యక్ష ఉపాధ్యక్షులుగా క్రొత్త అభ్యర్థుల ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 21

ఈనెల 18 వ తేదీన జరిగిన కరీంనగరం లోకు పంచాయతీ సమితి సమావేశములో ఇప్పటివరకు అధ్యక్షులుగానున్న శ్రీ వెంకటనర్సయ్య గారికిని శ్రీ పి.వి. రమణారెడ్డిగారికిని అధ్యక్ష పదవికై పోటీజరిగినది. శ్రీ పి. వి. రమణా రెడ్డిగారు 4 ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు. ఉపాధ్యక్ష పదవికి శ్రీ రామారావుగారు పోటీలేకుండా ఎన్నికైనారు. ఈ ఉభయులు క్రొత్త అభ్యర్థులు. వీరు శ్రీ జె. చొక్కారావుగారి వర్గమునకు చెందినవారు కారని తెలియుచున్నది.

ఇండియా - చైనా సరిహద్దు వివాదం

హైద్రాబాద్, ఏప్రిల్ 21: ఇండియా-చైనా సరిహద్దు వివాదం మధ్యవర్తిత్వం ద్వారానే పరిష్కారం కావచ్చని శ్రీ జయప్రకాశ్ నారాయణ సూచించారు.

ఈ ఉత్తర సరిహద్దులోని కొన్ని భాగములను ఉభయ దేశాలు తమవిగా క్లెయిమ్ చేస్తున్నాయని సంప్రదింపుల ద్వారా ఈ వివాదం పరిష్కారంకాక యుద్ధానికి దిగే ప్రశ్నే లేనప్పుడు ఇక మధ్యవర్తిత్వము కన్న మరో మార్గం ఏమున్నది అని ప్రశ్నించారు వీరు. ఈ సమస్య పరిష్కారానికి సమర్థుడు నిష్పాక్షికుడగు న్యాయవేత్తను ఉభయ పక్షాలు ఎన్నుకోవాలని ఇదంత కష్టమైన పనికాబోదని అన్నారు.

పార్టీ రాజకీయాల కుళ్ళుతో అంతా పిసుగెత్తి పోతున్నారు

నాగార్జున సాగర్ ప్రాజెక్టు:

యంత్రాల కొనుగోలుకై 50 లక్షల ఋణం

అమెరికా ఎగుమతి దిగుమతుల బ్యాంకు సమ్మతి

హైద్రాబాదు, ఏప్రిల్ 21

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అవసరమయ్యే యంత్రాలను ఖరీదుచేయుటకు రూ. 50 లక్షలు ఋణరూపేణా సహాయం చేయడానికి అమెరికాలోని ఎగుమతి దిగుమతుల బ్యాంకు తన సమ్మతిని తెలిపింది.

ఈ ఋణం మొత్తంలో భారత ప్రభుత్వంద్వారా బిల్ డాలర్లు శాలువలు త్రవ్వకంలో భూమిని పెళ్ళగించు యంత్రాలను కొనటం జరుగుతుంది.

రూ. 61 లక్షలు విలువ చేయు విదేశీ యంత్రాలను యిప్పించవలసిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించగా భారత ప్రభుత్వం అమెరికా ఎగుమతి దిగుమతులు బ్యాంకు ద్వారా రూ. 50 లక్షలు ఋణం అభ్యమయ్యేటట్లు కృషి చేసిందని నాగార్జున సాగర్ ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు ప్రతినిధి వెల్లడించారు.

కోయాకుడ్, దామోదర్ వాలీ ప్రాజెక్టులకు చెందిన యంత్రసామగ్రి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ప్రస్తుత ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమ నిర్వహణకు వినియోగించటం జరిగిందని ఆయన అన్నారు.

ఈ సంవత్సరములో కూడ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకై కొంత యంత్రసామగ్రి తెప్పించటం జరుగుతుందని నన్నే ఆరు మాసాలలో, అమెరికా బ్యాంకు యిచ్చే అప్పు డబ్బులో ఖరీదుచేసే యంత్రాలు ఆంధ్రప్రదేశ్ చేరుతాయని నాగార్జున సాగర్ ప్రాజెక్టు కంట్రోలు బోర్డు ప్రతినిధి తెలిపారు.

ప్రాజెక్టు కట్టడపు పని అరుకొన్న ప్రకారం సాగిపోతున్నదని, యిటీవల జరిగిన కంట్రోలు బోర్డు సమావేశములో నిర్వహించిన పనిని గురించి చేసిన సమీక్షలో తమ సంతృప్తిని సభ్యులు ప్రకటించారని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పి. డబ్ల్యు. డి, ప్రణాళిక శాఖ మంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ పిడతల రంగారెడ్డి పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్, తదితరులు బోర్డుసమావేశానికి హాజరైనారని ఆయన వివరించారు. ఈ సంవత్సరపు బడ్జెట్ లో ప్రాజెక్టు నిమిత్తము కేటాయించిన రు. 10 కోట్లపైన సంవత్సరాంతానికి యే విధమైన లోటు యెదుర్కొనవలసిన పని వుండదని, నిరుడుకూడ దీని నిమిత్తము 10 కోట్లు కేటాయించటం జరిగిందని, అదనముగా మరో కోటి రూపాయలు మంజూరు చేయబడినప్పటికి వాటిని పూర్తిగా వాడుకోలేదని బోర్డు ప్రతినిధి తెలుపుతూ గత సంవత్సరంలో అమెరికా నుంచి తెచ్చిన ఋణంలో కేంద్రం పాజెక్టు ఖర్చులకు 9 కోట్లు మంజూరు చేసిందన్నారు.

సిబ్బందికి ఉచిత వసతి సౌకర్యం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో సిబ్బందికి నిర్మించిన యిండ్లు యీనెలనుంచి ఉచితంగా వాడుకోవానికి ప్రాజెక్టు ఉద్యోగులకు యివ్వటం జరుగుతుంది

ప్రాజెక్టుప్రాంతంలో వెయ్యికి పైగా నిర్మించిన యిండ్లలో అధికారులకు కేటాయించిన 2వందలయిండ్లు చేరివున్నవి.

సిబ్బంది తీసుకొనేజీతాలలో 5శాతం యీయిండ్ల అద్దెల్రింద మినహాయించుకోవటంజరుగుచున్నది. ఇక యిప్పటినుంచి యీవిధమైన మినహాయింపు వుండదని తెలుస్తున్నది

ప్రాజెక్టుప్రాంతంలో యిటీవల జరిగిన కంట్రోల్ బోర్డు సమావేశంలో యీనిర్ణయం తీసుకోబడింది

అమలులోవున్న నిబంధనలదృష్ట్యా ప్రభుత్వ గృహవసతి అనుభవిస్తున్న ప్రభుత్వోద్యోగుల జీతాలనుంచి యిండ్ల అద్దెకింద పదిశాతం మినహాయించు కోవడమున్నది. ప్రాజెక్టు ప్రాంతంలోని యిండ్లకు యిప్పటి వరకు 5శాతం మాత్రమే సిబ్బంది జీతాలలో యిండ్ల కిరాయికింద మినహట్టుకోవటం జరుగుచున్నది యిప్పుడది కూడా రద్దుఅవుతున్నది.

భవిష్యత్తులో సిబ్బంది వుండేందుకు యింకా అదనంగా యిండ్లు కట్టడానికి కంట్రోల్ బోర్డు ఆలోచిస్తున్నది

ప్రధాన జాతీయ సమస్యలు

పరిష్కారానికి జయప్రకాశ్ సూచన

హైద్రాబాద్, ఏప్రిల్ 21

జాతీయప్రాధాన్యంగల సమస్యల పరిష్కారానికి దోహదకారిగా విజ్ఞులయిన పెద్దలతో కూడిన కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం జాగుంటుందని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ సూచించారు.

ఇట్టి కౌన్సిల్ రాజకీయ వేత్తలతోనే ఏర్పరచబడాలని ఏమీలేదని పరిపూర్ణ అనుభవంగల రాజనీతిజ్ఞులను దీనిలోకి తీసుకోవచ్చని కౌన్సిల్ అభిప్రాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఏమీలేదని శ్రీ నారాయణ్ అన్నారు. ఏపార్టీలకు చెందని వారిని ఇట్టి కౌన్సిల్‌కై సెలక్టుచేసుకోవడం జాగుంటుందని అభిప్రాయపడినారు.

శ్రీమతి ఇందిరాగాంధి

హైద్రాబాదు, ఏప్రిల్ 21

బొంబాయి నుండి ఇక్కడికి 24 వ తేదీన శ్రీమతి ఇందిరా గాంధి వస్తున్నారు. వీరికి బేగంపేట విమానాశ్రయంలో హైద్రాబాద్ నగర కాంగ్రెస్, నికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్, కాంగ్రెస్ సేవాదళం మహిళా విభాగము వారు స్వాగతం చెప్పుతారు. వీరిని ఆరోజు సాయంత్రం 4 మరియు 6 గంటలమధ్య రాజభవన్‌లో అల్పసంఖ్యాక వర్గాలు మరియు జాతీయ ఐక్యతా ఉపసంఘప్రతినిధులు కలుసుకుంటారు. ఆదేరోజు శ్రీమతి గాంధి విజయవాడ వెళ్ళి హైద్రాబాద్‌కు 28 ఏప్రిల్‌న తిరిగి వస్తుంది.

అంగోలా, గోవాల విముక్తి తథ్యం

ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ ఝా విశ్వాస ప్రకటన

న్యూయార్క్, ఏప్రిల్ 21

నిర్దాక్షిణ్యంగా క్రూరంగా బాధలకు గురిఅవుతున్న అంగోలా, గోవా, తదితర పోర్చుగీసు కాలనీలల్లోని ప్రజలు విముక్తులవుతారని తన విశ్వాసాన్ని ఐక్యరాజ్య సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ సి.ఎస్. ఝా నిన్న ప్రకటించగా హర్షధ్వానాలు మిన్ను ముట్టాయి.

అంగోలా పరిస్థితులపై ఐక్యరాజ్య సమితి విచారణజరిపించాలన్న భారత ప్రతిపాదిత తీర్మానంపై శ్రీ ఝా మాట్లాడుతూ పై విశ్వాసాన్ని ప్రకటించారు.

అంగోలాలో పోర్చుగీసు అధికారులు నిర్దాక్షిణ్యంగా వందలాది ప్రజల్ని మారణహోమం చేస్తున్నారని వర్తమానం అందుతున్నట్లాయన చెప్పారు. పోర్చుగీసు కలోనియల్ పరిపాలనా విధానం ఎలా ఉంటుందో ఇండియాలో మాకు గోవా ద్వారా తెలుసు అని శ్రీ ఝా అన్నారు భారతదేశం స్వాతంత్ర్యం పొందిన విమ్మట ఫ్రెంచి భూభాగాల విషయములో వలెనే గోవావంటి పోర్చుగీసు భూభాగాల విషయం కూడ పరస్పర సంప్రదింపుల ద్వారా తేల్చుకోవాలని ఆశించాము. అందుకు ప్రయత్నించాం కాని పోర్చుగీసు అధికారులు తమబలదర్పంవల్లజాతీయోద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచిన సంఘటనలు మేమెరగుదుము అని శ్రీ ఝా వివరించారు. ఈసంఘటనలవల్లనే భారతదేశం పోర్చుగల్‌తో దౌత్యసంబంధాల్ని తెగతెంపులు చేసుకోవలసి వచ్చింది అని ఆయన అన్నారు

ప్రజల స్వయం ఆధారముగా చేయడమే సర్వోదయ లక్ష్యం

నెహ్రూ తర్వాత ఎవరు? అనే ప్రశ్న ప్రజలకు తమపై తమకే విశ్వాసంలేదని చాటుతున్నదని శ్రీ జయప్రకాశ్

హైద్రాబాద్, ఏప్రిల్ 21

రాజకీయపక్షాలు ప్రత్యామ్నాయాన్ని సృష్టించకుండా స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనడాన్ని మానివేసినచో ప్రమాదకరమైన ఖాళీ యేర్పడగలదని అందువల్ల గంద్రగోళస్థితి ఉత్పన్నం కాగలదని ఇక్కడ శ్రీ జయప్రకాశ్ నారాయణ అభిప్రాయపడినారు.

పార్టీ రహిత ప్రజాస్వామ్య వ్యవస్థపై మాట్లాడుతూ పార్టీలు ప్రజల రాజకీయముగా విద్యావంతుల చేసినారు తమ అభ్యర్థుల తామే ఎన్నుకోనేలా పరిస్థితుల తయారు చేయడం అవసరమని దీనిని పలురీతులలో చేయవచ్చునని జయప్రకాశ్ తెలిపారు ప్రజలు తమ ప్రాంతాలలో ఇద్దరు ముగ్గురు సభ్యులతో కూడుకున్న ఓటర్ల కౌన్సిళ్ళ ఏర్పరచాలని స్థానిక సంస్థలకు ఏయే అభ్యర్థులు పోటీ చేయాలో ఆ కౌన్సిళ్ళు సూచించగలవని ఒక్కొక్కప్పుడు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎంపిక చేసుకోబడే అవకాశం గూడా ఉంటుందని రాజకీయ సంబంధాల ఇట్టి గాక ఆయా వ్యక్తుల యోగ్యతపై వారి ఎన్నిక ఆధారపడి ఉండాలని శ్రీ జయప్రకాశ్ సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికల రంగం నుండి రాజకీయ పక్షాలు ప్రత్యామ్నాయాన్ని సృష్టించకుండా విరమించుకోవడం గందరగోళ పరిస్థితినే సృష్టించగలదని వీరు అభిప్రాయపడినారు. ఈ సందర్భంలో వాలంటరీ ఓటర్ల సంఘాల ఏర్పరచాలని పార్టీ విధానంతో ప్రజలు విసిగిపోతున్నందున పార్టీ రహిత ప్రజాస్వామ్యం వారిని ఆకర్షించగలదనడంలో సందేహం లేదని అన్నారు వీరు.

ప్రజలలో జాగృతి

జాతీయసమస్యలపట్ల ప్రజల్లో జాగృతి కల్పించాలని అందువల్ల పార్టీరాజకీయాలలోని లోటుపాటులను అనర్థాలను గ్రహించి వానికి అతీతంగా వారు వ్యవహరించ గలుగుతారని శ్రీ జయప్రకాశ్ వివరించారు.

అధికార కేంద్రీకరణ ద్వారా పార్టీ వ్యవస్థే పనిచేస్తూ ఉండిన అది దేశానికి ప్రజలకు ఆత్మవిధ్వంసన కారి కాగలదన్నారు.

సర్వోదయ ఉద్యమం ఎట్టి రాజకీయాలతో సంబంధం లేనిదని అది ప్రజల శక్తిని జాగృతంచేసే ఉద్దేశ్యంతోనే పనిచేస్తున్నదని ప్రజలు దిగువ స్థాయిలలో తమ కాళ్లపై తామే ఆధారపడాలని ఢిల్లీపై ఆధారపడకుండా చేయాలని ఈఉద్యమ కారులు ప్రయత్నిస్తున్నారని జయప్రకాశ్ నారాయణ పేర్కొన్నారు.

నేడు ప్రతివిషయములోను అతిగా కేంద్రీకరణ కల్పిస్తున్నదని ఇది దేశానికి పెద్ద జబ్బుగా పరిణమిస్తున్నది. అందువల్లనే అధికార వికేంద్రీకరణ ప్రయోగం అవసరమయినదని వీరన్నారు. ప్రజల సరిఅయిన పద్ధతిలో విద్యావంతుల చేయాలని ప్రజలకు స్వయంశక్తి చేకూర్చడమే సర్వోదయ లక్ష్యమని అన్నారు.

నెహ్రూ తర్వాత ఎవరు? అనే ప్రశ్నను చర్చిస్తూ ఈ ప్రశ్న ప్రజలకు తమపై తమకే విశ్వాసం లేదని ఋజువు చేస్తున్నదని దేశం ఏ కొద్ది మంది ప్రముఖ నాయకుల పైననే ఆధారపడి ఉండరాదని అన్నారు వీరు.

జపాన్ నుండి 80 మిలియన్ డాలర్ల అప్పు

టోకియో, ఏప్రిల్ 21

80 మిలియన్‌ల యు.ఎస్. డాలర్ల మేరకు జపాన్ భారతదేశానికి క్రొత్తగా ఋణ సహాయాన్ని ఇవ్వనున్నటుల జపాన్ వాణిజ్య మంత్రాంగ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

1960-61 లో 1 కోటి వేగనుల సరుకుల రవాణా

భారత రైల్వేలు నెలకొల్పిన క్రొత్త రికార్డు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

భారత రైల్వేలు 1961 ఏప్రిల్ నుంచి 1961 మార్చి ఆఖరులోగా 1 కోటి వేగనులకు పైగా సరుకులను రవాణాచేసి క్రొత్త రికార్డును స్థాపించడం జరిగింది. సమీక్షా సంవత్సరములో సరుకు ఎక్కించబడిన సంఖ్య అంతకు ముందు సంవత్సరపు సంఖ్యకంటె నాలుగు లక్షలు ఎక్కువ. జులైలో పాక్షిక సమ్మె, అనంతరం వరదలు సంభవించినా సరుకులు ఎక్కించడం బ్రాడుగేజ్, మీటరుగేజ్, నారోగేజ్ మార్గాలలో ఒకే విధంగా వున్నది. బొగ్గు రవాణా పెరిగింది. రవాణా అయిన సరుకుల మొత్తంలో మూడవ వంతు బొగ్గు సమీక్షా సంవత్సరంలో 2,688,410 వేగనుల బొగ్గు రవాణా అయింది. అంతకు ముందు సంవత్సరంలో 2,488,707 వేగనుల బొగ్గు రవాణా అయింది. అంటే యితర సరుకులన్నింటికంటె బొగ్గు రవాణానూటికి 9.7వంతులు పెరిగింది.

వ్యాపారికి జైలుశిక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ఒక దొంగ వ్యాపార సంస్థ పేరిట దిగుమతి లైసెన్సులు పొందినందుకుగాను ఢిల్లీలో చాందినీ చౌక్‌లోని మెస్సర్స్ ఆర్. కె. వర్మ వేర్ హౌస్ ప్రొప్రైటర్, రాధేకిషన్ వర్మకు 18 నెలల కఠిన జైలుశిక్ష, రూ. 2వేల జరిమానా విధించారు.

ఆ కంపెనీలో పని చేస్తున్న నందలాల్ అనే సేల్స్‌మెన్ పైన కూడా నేరారోపణ చేశారు. రు. 2100 లంచాండుపైనా, ఒక సంవత్సరం పాటు సత్ప్రవర్తనకు గాను అదే మొత్తము హామీపైనా అతనిని విడుదలచేశారు.

1954, 1955 సంవత్సరాలలో ముద్దాయి కుట్టుపనిముట్లు దిగుమతి చేసుకొనేందుకు మెస్సర్స్ రామ్ సన్సు అనేదొంగ వ్యాపారసంస్థ పేరిట రెండు దిగుమతి లైసెన్సులు సంపాదించారు.

దేశీయాంగ మంత్రిత్వశాఖ తాలూకు ప్రత్యేక పోలీసు సంస్థ ఢిల్లీ శాఖయీ కేసును దర్యాప్తుజరిపింది.

రు.98566 స్వాహాచేసి పాకిస్తాన్‌కు పరారీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

త్రిపురాలోని ఒకసబ్ ట్రెజరీ నుండి రు. 98566 కాజేసినాడని అనుమానింపబడుతున్న పోస్టాఫీస్ తూర్పు పాకిస్తాన్‌కు పారిపోయాడని నేడు లోకసభలో కేంద్ర హోం వ్యవహారాల మంత్రాంగంలోని మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ తెలిపారు.

సనత్‌నగర్ లోని పారిశ్రామిక ఎస్టేటులో ఉన్న 29వ తేదీ ఉదయం 8 గంటలకు కేంద్రపరిశ్రమల మంత్రి మనుభాయ్‌షా టెక్నికల్ ట్రయినింగ్ కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తారు. విద్యామంత్రిత్రయిన్ బి పి పట్టాభిరామారావు ఈకార్యక్రమానికి అధ్యక్షతవహిస్తారు. ఈ కేంద్రాన్ని హెవీగాటూల్స్ యేర్పాటుచేస్తున్నది

వ్యవసాయ పరికరాల ఉత్పత్తి

భారత వ్యవసాయ పరిశోధనా మండలి బహుమతుల పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

వ్యవసాయ పనిముట్ల ఉత్పత్తి రంగంలో గణనీయమయిన కృషి జరిపినవారికి రాష్ట్రపతి సువర్ణ పతకం, రెండు నగదు బహుమానాలు ఇవ్వబడతాయని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ తాలూకు భారత వ్యవసాయ పరిశోధనా మండలి నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఆ ప్రకటనలో ఇంకా ఇలా వుంది. మొదటి బహుమతి కింద రాష్ట్రపతి సువర్ణ పతకం, రు. 8,000లు నగదు బహూకరించబడతాయి. రెండవ బహుమతి రు. 2,000లు నగదుయివ్వబడుతుంది. భారత వ్యవసాయ పరిశోధనా మండలి మంజూరుచేసిన పథకం మేరకు పై బహుమతులు ఏర్పాటు చేయబడ్డాయి.

వ్యవసాయ పరికరాల ఉత్పత్తి రంగంలో కనీసం ఒక సంవత్సరం అనుభవం వున్న ఉత్పత్తిదారులే యీ బహుమతులకు పోటీచేయడానికి అర్హులు. వ్యవసాయ పరికరాల ఉత్పత్తిలో గత 5 ఏండ్లలో జరిపిన ప్రశంసనీయమయిన కృషి అంతా పరిశీలనకు రాగలదు. పూర్తివివరాలు, దరఖాస్తు ఫారాలు యీనాటి నుండి వారి నుంచి పొందవచ్చును. రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్లు భారత వ్యవసాయ పరిశోధనా మండలి కార్యదర్శి, కృషి భవన్ న్యూఢిల్లీ, దరఖాస్తు ఫారములు నిర్ణీత రుసుముతో సహా 1961 అక్టోబరు 22లోగా ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖ డైరెక్టర్లకు చేరాలి.

లఘుపరిశ్రమల విస్తరణావశ్యకత

అందుకు లోటుగా ఉన్న విద్యుచ్ఛక్తి అధికోత్పత్తికై ప్రభుత్వ శ్రద్ధ: శ్రీలాల్ బహద్దర్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

పెద్ద నగరాల్లో కాక చిన్న పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ కూడా లఘుపరిశ్రమల్ని ఏర్పాటు చేయడంలో అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ ముందంజవేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి యీవేళ లఘుపరిశ్రమల సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు. పరిశ్రమల్ని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తూ తగురీతిని పంపిణీ విధానం అమలు పరచడం ద్వారా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధికి తెచ్చే బాధ్యత మనమీద ఉందనీ ఇందుకు లఘుపరిశ్రమల విస్తరణ ఒక విధానమనీ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అన్నారు

దేశంలో జనాభా పెరుగుదలను ప్రస్తావించి శ్రీ శాస్త్రి ఇందువల్ల నిరుద్యోగ సమస్య విస్తృత మౌతుందనీ దాని పరిష్కారానికై వీలున్నన్ని క్రొత్త పరిశ్రమలు స్థాపించాలనీ అన్నారు. భారత దేశంవంటి విశాల దేశంలో ప్రజలు ఆర్థికోన్నతిని సాధించాలంటే భారీ స్థాయిని వ్యవసాయాన్నీ లఘుపరిశ్రమల్నీ కలియగలిపి నిర్వహించాలని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి సూచించారు

లఘుపరిశ్రమలు పెరుగాలంటే విద్యుచ్ఛక్తి చాలా అవసరం. కాని చాలా రాష్ట్రాల్లో విద్యుచ్ఛక్తి కొరత అనుభవంలో ఉంది. అందువల్ల విద్యుచ్ఛక్తి అభివృద్ధికోసం పథకాల విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నది అని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి అన్నారు.

అభివృద్ధికాంక్షిత దేశాల్లో కూడా ఉద్యోగకల్పనకై ప్రభుత్వాలు లఘుపరిశ్రమల్ని అనుబంధ పరిశ్రమల్ని ఆధారపరుచుకుంటున్నాయని కూడా ఆయన అన్నారు అమెరికా, బ్రిటన్ మొదలైన దేశాల్లో ఎక్కువ మందికి జీవనోపాధి భారీ పరిశ్రమల్లో కన్న లఘుపరిశ్రమలు, మీడియం పరిశ్రమలలోనే లభిస్తున్నదని కూడా ఆయన అన్నారు

అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. వి పురాణిక్ స్వాగతోపన్యాసం మిచ్చారు.

చిరుచింతల గ్రామంలో దొమ్మి

ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 21

కృష్ణాజిల్లాలోని నందిగామ తాలూకాలోని చిరుచింతల గ్రామములో హరిజనులలోని రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగిన ఫలితంగా ఒకరు చనిపోయారు ఇద్దరు గాయపడినారు.

రెండువర్గాలవారు స్వేచ్ఛగా బల్లెములు కర్రలు ఉపయోగించుకున్నారట ఈ ఘర్షణలో తోటరత్నం చనిపోయాడు, ఇద్దరికి గాయాలుజరిగినవి

భారతాధ్యక్ష పదవీకాలం

ఒకే అభ్యర్థి రెండు టెరమ్‌లకు మించి ఉండరాదని రాజ్యసభలో అనధికార బిల్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

అధ్యక్ష పదవీ కాలాన్ని ఒకేవ్యక్తి రెండు టెరమ్‌లకన్నా ఎక్కువకాలం నిర్వహింపకుండా భారత రాజ్యాంగాన్ని సవరించాలని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు భూపేష్‌గుప్త తీవ్రంగా వాదించాడు

నేడు సభముగిసేవరకు గుప్త తమ ప్రసంగాన్ని పూర్తిచేయలేదు. అధ్యక్ష పదవియొక్క ఔన్నత్యాన్ని గౌరవాన్ని పరిపోషించడానికై రాజ్యాంగానికి ఇట్టి సవరణ తేవడం అవసరమని వీరు తెలిపారు. భారత రాజ్యాంగపు 57 వ ఆర్టికల్‌ను సవరించుటకు తాను ప్రతిపాదించిన బిల్లుపై మాట్లాడుతూ భూపేష్‌గుప్త ప్రస్తుతం అధ్యక్షులుగా ఉన్నవారిపై తమకు అధిక గౌరవం అభిమానంకలదని జాతీయోద్యమపు ప్రముఖ నాయకులని ప్రస్తుతించారు. అధ్యక్ష పదవి మరియు రాజ్యాంగపు పాట్లగూర్చి మాత్రమే తాము చర్చిస్తున్నటులు పేర్కొంటూ సాధారణ రాజకీయాలకు అతీతంగా ఈ పదవిని ఉంచాలన్నారు. మనం లిఖిత రాజ్యాంగాన్ని కలిగిఉన్నందున కేవలం సాంప్రదాయాలు కలిగి ఉండటంలో లాభంలేదని అన్ని గూడా వ్రాత పూర్వకంగానే ఎదురు ఉండరాదని ప్రశ్నించారు.

ప్రధాన పదవికి అధ్యక్ష పదవికి భేదం కలదని అధ్యక్షుని ఎన్నిక పరోక్ష పద్ధతిన జరుగుతుందని ఒక తడవ ఎన్నుకోబడినతర్వాత రాజ్యాంగాన్ని ఉల్లంఘించినవే తప్ప అతని తొలగించి వేయడానికి వీలుండదని ప్రధానిని అతని పార్టీగాని లేక పార్లమెంటుగాని తొలగించ వచ్చని శ్రీ గుప్త అన్నారు.

భూపేష్‌గుప్త తమ వాదనకు అనుకూలముగా 24 నేరాల ఉదహరించారు

పోర్చుగీస్-అంగోలా పరిస్థితి

విచారణకమిటి నియామకానికి నిర్ణయం

న్యూయార్క్, ఏప్రిల్ 21

పోర్చుగీస్ అంగోలాలోని ప్రస్తుతపరిస్థితి అపరమని భావించిన విచారించుటకు అధికారమిస్తూ ఐదుగురు సభ్యులుగల ఒక కమిటిని యేర్పరచవలసిందని జనరల్ అసెంబ్లీ నేడు నిర్ణయించినది.

ఈ నిర్ణయాన్ని 69 దేశాలు బలపరచాయి. రెండుదేశాలు వ్యతిరేకించాయి. 17 దేశాలతో పాల్గొనలేదు. తీర్మానం ముసాయిదా ప్రకారం ఈకమిటిని అధ్యక్షుడు నామినేట్ చేస్తాడు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకత్వం?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

కీర్తిశేషులు పండిత్‌పంత్ స్థానే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుని ఎన్నికకై పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులలో ప్రచారం చేసుకోనబడుతుండటంపై ప్రధాని నెహ్రూ తమ విచారాన్ని వ్యక్తంచేశారు

పార్టీనాయకునిగా తాము ఉపనాయకుని పార్టీకార్యవర్గాన్ని నామినేట్ చేయాలనే ప్రతిపాదనను నిరాకరిస్తూ డిప్యూటీ లీడర్ పదవికి తాము ఎట్టి ప్రాధాన్యాన్ని ఇవ్వమన్నారు.

యు. ఎస్. వ్యతిరేక ప్రదర్శనలు

రాయబార కార్యాలయ పైరాళ్ళు రువ్వబడిన వైనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

దాదాపు 250 మంది ఆర్థిక్ ప్రదర్శకులు నేడు ఇక్కడి యు పై లెస్ స్టేట్సు భవనంపై రాళ్ళు రువ్విన్యూయార్కుపై దాడికి అమెరికా తోడ్పడినందుకు తమ నిరసనను తెలిపారు. పోలీసులు వీరిని తుపాకి మడమలతో వెనక్కు తరుమడంతో కొందరికి గాయాలు తగిలాయి

ఉలెన్ మరియు రేయాన్ కట్ పీసు ముక్కలు,

పూర్తి పీసులు చిల్లరగాను టోకుగాను సరసమైన ధరలకు, ప్రత్యేకించి వివాహాలనిమిత్తం కొనుటకు సరికొత్తరకాలు వచ్చినవి.

ఆర్. పి. వర్మ

క్లాత్ మర్చంట్,
పత్తర్‌గట్టి హైదరాబాద్.

సూచన:- వర్మ అనే పేరుతో మరోదుకాణం మాకులేదు. మీరు మా వద్దకు రయచేసే ముందు ఆర్. పి వర్మ అనే పూర్తి పేరును తప్పక చూచి రండి.

వివాహములకొనుగోళ్ళకు

ఉలెన్ సూటింగులు, (ట్వీడ్స్, గాబర్డయిన్), విదేశీ, స్వదేశీ వాటికి హైద్రాబాద్‌లో ప్రముఖ కేంద్రమయిన

ఆర్. పెంటోజి

క్లాత్ మర్చంట్ దుకాణమునకు దయ చేయండి.
పత్తర్‌గట్టి, హైద్రాబాద్. ఫోన్: 4796.

పెండ్లిండ్లకు మరియు శుభకార్యములకు క్రొత్త సరుకులు

బనారసు, బెంగ్లూరు, ధర్మావరం, కంచి, పట్టుచీరలు మరియు, గర్వాల, గుంటూరు, కోయంబత్తూరు మొదలగు ప్రాంతముల, మరియు మిల్లు బన్నీ, మెట్టూరు బట్టలు దొరుకును.

ESTD:1914 KR JEWELLERY EMPORIUM PHONE:4707

కెంచె రాజయ్య సిల్కు మరియు చేనేత బట్టల దుకాణం
కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాద్(ఆ.ప్ర)

సరిహద్దుల రక్షకు సైన్యమేకాదు ప్రజల దృఢ సంకల్పం ఉండాలి

భారత యువక్ సమాజ్ సమావేశంలో శ్రీ మీనన్ ఉద్ఘాటన

ఖుర్జా, ఏప్రిల్ 21

ప్రపంచ మందలి యే దేశము కూడా సరిహద్దుల రక్షణ విషయంలో పూర్తిగా సాయుధ సైనికులపై ఆధారపడలేదు. తమ దేశమును యెట్టి పరిస్థితుల్లోగూడ యితరులేమలందు పెట్టకుండుటకు, విదేశీ దోస్యమునకు తావీయకుండా ఉండుటకు ప్రజలు దృఢ సంకల్పులై యుండుటే ఒక గొప్ప రక్షణవంటిదని నిన్నయిచట యువక్ సమాజ్ ఆధ్వర్యమున యేర్పాటు చేయబడిన సమావేశంలో మాట్లాడుచు రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

దేశమును విదేశీ దురాక్రమణ నుండి రక్షించుటకు ప్రజలు సమైక్యతా భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ప్రజలు తమ ఐకమత్యమును కోల్పోకుండా క్రమశిక్షణ కలిగియున్నచో చైనాగాని, పాకిస్తాన్‌గాని మన దేశంపైకి యిష్టము వచ్చినట్లు రాచుకు రాలేవు"

"రాజకీయ పోరాట ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించింది ఇపుడు సామ్యవాద సిద్ధాంతరీత్యా ఆర్థిక స్వాతంత్ర్యం పొందాలి. మన జాతీయాదాయము అందరికీ క్రమంగా పంపకంకావాలి. అది యే కొద్ది మంది వ్యక్తులలో పరిమితంకారాదు" అని శ్రీ మీనన్ అన్నారు.

ప్రపంచమందలి యితర దేశాల స్థాయి నందుకొనుటకు భారత దేశము పారిశ్రామికంగా అభివృద్ధిచెందాల్సిన అవసరాన్ని వొక్కిచెప్పుతూ అన్ని రంగాల్లో శీఘ్రగతిని అభివృద్ధి సాధించుటకు ఒక ఆర్థికపద్ధతిని రూపొందించాలని, దేశము సైనిక రీత్యానే కాక ఆర్థిక రీత్యా కూడ సమర్థవంతమైన దేశము కావాలని, ఆర్థికంగా దేశమభివృద్ధి చెందిన జాతీయైక్యత పరిరక్షింపబడగలదని వ్యవసాయోత్పత్తి అధికతరం చేయుటకు అధునాతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని. యీ విషయంలో సహకార సేద్యము ఉత్తమమైన పద్ధతి అని ఆయన చెప్పారు.

పోలీసు - కార్పొరేషన్ సిబ్బంది సహకారం

శ్రీ సాతూర్‌తో శ్రీ దుసాజ్ చర్చలు

హైదరాబాద్, ఏప్రిల్ 21

విస్తృత హైదరాబాదు కార్పొరేషన్ అధికారులు పోలీసు ఉద్యోగుల మధ్య సహకారము పెంపొందింపచేయుటకుగల అవకాశాలను గురించి పరిశీలనలు జరుపుటకు కార్పొరేషన్ మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ ఒక సమావేశాన్ని యేర్పాటుచేసి నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.పి. సాతూర్ తదితర పోలీసు అధికార్లను ఆహ్వానించారు.

ఈ సందర్భములో మేయర్ శ్రీ సాతూర్‌కు వ్రాసినలేఖలో హుస్సేన్ సాగర్‌ను గుడ్డలు వుతుకు కొనుటకు, యీతలాడుటకు వుపయోగించ నీయకుండా చేయాలని ఇంతవరకు దానిని రూల్సుకు వ్యతిరేకముగా వుపయోగించటము జరుగుచున్న దన్నారు ట్రాఫిక్ ఐలెండ్లవద్ద పెంచిన లాన్సులో కూర్చొనుటకు పౌరులకు అనుమతి నీయకూడదని అని కేవలం శోభను చేకూర్చే స్థలాలుగా ఏర్పాటు చేయటము జరిగిందని ఆయన పేర్కొన్నారు.

పౌరసమస్యలకు సంబంధించిన రూల్సు పరిరక్షించి వాటిని అమలు పరచే విషయములో కార్పొరేషన్ సిబ్బంది పోలీసు అధికారులకు సహాయకారిగా వుండేంతమేర ఉభయుల మధ్య సహకార ముండగలదని మేయర్ అన్నారు.

రాష్ట్రంలో బార్లీ పంట

హైదరాబాద్, ఏప్రిల్ 21

ఆంధ్ర ప్రదేశ్‌లో గతఫిబ్రవరినెలాఖరు రకు 7100 ఎకరాల విస్తీర్ణంలో బార్లీ పండించినట్లు అంచనావేశారు. క్రిందటి సంవత్సరం ఇదే కాలములో 8900 ఎకరాల విస్తీర్ణంలో ఈపైరు వేయడం జరిగింది. అంటే యీసారి విస్తీర్ణము నిరుటికంటే 20 శాతము తక్కువ. ఆంధ్ర ప్రాంతంలో బార్లీ కాలా స్వల్పంగా పలడిస్తారు హైదరాబాదు, మెదక్ జిల్లాలలో యీపైరు హెచ్చుగా వేస్తారు. రాష్ట్రం మొత్తములో యీపైరు క్రిందవున్నభూమి విస్తీర్ణంలో సుమారు 82 శాతం విస్తీర్ణం యీజిల్లాలలోనిదే హైదరాబాదు మెదక్, మహబూబ్ నగరం జిల్లాలలో నిరుడుకంటే తక్కువ విస్తీర్ణంలో యీపైరు వేశారు

మహబూబ్‌నగరం జిల్లాలో పైర్లకు తెవుళ్ళు తగిలినవి.

ఈసంవత్సరం ఉత్పత్తి 1200టన్నులకు అంచనా కట్టబడినది. నిరుడు కూడా ఇంతే ఉత్పత్తి జరిగింది.

ప్లవ సం॥ వైశాఖ శు॥ సప్తమి
ప. 2-4 పునర్వసు ప. 3-28
రా.వ. 12-27 మే: 2-15 వరకు
(శాలివాహన శకము: 2-2-1883)
22-4-1961 శనివారము

"నీ వాసపఱుప ధనములు గావించెదఁ బోవినాశకముల నుడుపఁగా నీ వశమె కాన నీచెడు చేవగపుం దేదు పెరుప దేదైన్యంబున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

22 ఏప్రిల్ 1961

శనివారము

సర్వోదయం

భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాదు మొన్న అఖిల భారత 18 వ సర్వోదయ సమ్మేళనంలో ప్రసంగిస్తూ తాను రాష్ట్రపతి పదవి విరమణ అనంతరం సర్వోదయ రంగంలో సేవచేస్తానని ప్రకటించారు. డా॥ రాజేంద్ర ప్రసాదు వంటి ప్రసిద్ధులు, దేశభక్తులు, ఉత్తములు, అధునాతన యుగాను గుణంగా వ్యవహరించగల సనాతన ధర్ములు సర్వోదయ రంగంలో ప్రవేశించడం నిజంగా సర్వోదయోద్యమానికి వెలుగు తేవడమే అవుతుంది. భూదానోద్యమం వినోబాజీ వలన విస్తరించినట్లే సర్వోదయోద్యమం డా॥ రాజెన్‌బాబు వంటి వారి వలన విస్తరించగలదు.

సర్వోదయమన్న పదం చాల విస్తృతార్థాన్ని కలిగి ఉంది. సమాజాభివృద్ధి కార్యక్రమంలో చేరని అంశాలు లేనట్లే సర్వోదయము క్రిందికి జమకాని కార్యక్రమం ఉండదు. కాని సర్వోదయం అంటే గ్రామ స్వయం సమృద్ధి. గ్రామ స్వరాజ్య కార్యక్రమమని స్థూలముగా అభిప్రాయము ఏర్పడుతుంది. పంచాయతీ రాజ్య పథకం విజయవంతం కావడం కూడా సర్వోదయం క్రిందికే వస్తుంది.

ఇటీవలసూచనా ప్రాయంగా తెలుస్తున్నట్లు సర్వోదయ వాదులు రాజకీయాలలోకి,ఎన్నికలలోకి దిగేట్లయితే మాత్రం సర్వోదయ నాయకుల మానిఫెస్టో ఉండగలంత సమగ్రంగా మరోపార్టీ మానిఫెస్టో ఉండడం అసంభవం. సర్వోదయం పేరుతో సర్వోదయ నాయకులు ప్రపంచ సమస్యల్ని కూడా సమీక్షిస్తున్నారు.

సర్వోదయోద్యమం పేరునకు బాగానే ఉన్నదిగాని, ఒక నిర్దిష్ట స్వరూపంలో సాక్షాత్కరించడం లేదనిపిస్తుంది. కుటీర పరిశ్రమలూ సర్వోదయం కావచ్చు దంపుడు బియ్యం, నూనెగానుగలు, ఖద్దరు, అంబర్ చర్కా- ఇవన్నీ కూడా సర్వోదయం క్రిందికే రావచ్చు. సర్వోదయ కార్యకర్తలనేకులు ఇతర పరిశ్రమలలో యితర వ్యాపారాలలో భాగస్వాములై ఉండి, వివిధ ప్రభుత్వ సహాయాల వినియోగంలో కృషి చేస్తూనే ఉన్నారు. సర్వోదయం, సర్వోదయం అని జపంచేస్తూకూర్చుంటే దినాలు గడవడంగాని, ప్రాధాన్యము లభించడంగాని అసాధ్యమని సర్వోదయ కార్యకర్తలీవరకే గ్రహించిఉంటారు. ఆ గ్రహింపునకు మారురూపమే రాజకీయాల్లో ప్రమేయం ఉంచుకొని ఎన్నికలలో పోటీ చేయడానికి ఉద్దేశించడంకావచ్చు.

ఇది ఇలా ఉంచినా, సర్వోదయ కార్యకర్తలలో కాంగ్రెస్ వారు కాని వారెంతమంది? చాలా తక్కువ మంది - అని జవాబు రాగలదు. పలువురు స్వయంగా కాంగ్రెసు సభ్యులు కాకున్నా కాంగ్రెసుతో పరోక్ష సంబంధం గల వారే. కాంగ్రెసులో ఉండి సర్వోదయోద్యమములో పాల్గొంటూ సంస్థలో లేని ప్రాధాన్యాన్ని యీ ఉద్యమములో సాధించుకొనేవారూ ఉన్నారు. ఈవిధంగా కాంగ్రెసుకూ, సర్వోదయానికీ అవినాభావ సంబంధం ఉంటున్నది. అయినప్పటికీ సర్వోదయం అనిర్దిష్ట స్థితిలోనే ఉంది; అటు కాంగ్రెసు కూడా సర్వోదయాదర్శాల ననుసరించి కార్యక్రమాలను నిర్వహిస్తూనేఉంది. ఇప్పుడు సర్వోదయాన్ని కూడా ఒక రాజకీయ లేదా ఎన్నికల రంగంగా మార్చడమంటే యి న్నాళ్లూ సర్వోదయమని కూర్చున్నవారు విసిగి యికనైనాలేచి పదవులు పొందాలని భావించుకుంటున్నట్లు కొందరు అపోహపడే అవకాశం ఉంది. సర్వోదయాన్ని గాంధేయాదర్శాలపై ఒక నైతికోద్యమంగా రూపొందిస్తే దేశం బాగుపడుతుంది. వినోబాజీ భూదానోద్యమం గొప్పగా భూసమస్యను పరిష్కరించినా, పరిష్కరించకున్నా ఒక ఉత్తమ దానశీలాన్ని ఉద్బోధించింది. అలాగే సర్వోదయోద్యమం కూడా సమగ్రమైననైతికోద్యమంగా తయారై పదవి దాహానికి ప్రజల్ని దూరంచేసి, దేశార్థిక స్వాతంత్ర్య సాధనకు ఉద్యుక్తుల్ని చేయాలి. అందుకనినైతికోద్యమంగా సర్వోదయానికి ఉండే విలువ రాజకీయోద్యమంగా లేదా ఎన్నికల ఉద్యమంగా ఉండదు.

గుండె మీద చేయివేసుకొని ఆలోచిస్తే సర్వోదయంలో ఉంటున్న వారెవరు? అంతా కాంగ్రెసు గోత్రీకులే. కాని కొద్ది భేదాభిప్రాయాల వలనగాని, పదవులపట్ల నిర్లక్ష్యంవలనగాని అందని ద్రాక్షలు పులుపు అన్న తత్వంవలన గాని నూతన రంగంలో ప్రవేశించి దేశాభ్యుదయానికి కృషిచేద్దామన్న కాంక్షతో గాని, రాజకీయాలతో విసిగిపోయిగాని ఉన్నవారంతా సర్వోదయోద్యమంలో చోటు చూసుకుంటున్నారు. వీరంతా తిరిగి ఒక రాజకీయశక్తిగా వెలికి రావడానికి ప్రయత్నించేకన్న ఒక నైతిక శక్తిగా దేశంలోని చెడు వాతావరణాన్ని శాసనం చేయడానికి పూనుకోడం సబబు. దేశంలో సర్వోదయ సాధనకు నైతిక శాసనమే పరమార్థం.

సర్వోదయాన్ని నిస్వార్థ దేశసేవా దీక్షగా రూపొందించాలి గాని దానికొక రాజకీయ,ఆర్థిక సారస్వత, వైజ్ఞానిక బహుళార్థ సాధక స్వరూపమిచ్చి లాభాలాభాల అకౌంట్లసంస్థగామార్చడం మన దేశానికి అనువైన పద్ధతి కాబోదు.

వెంట్రుకలో నాల్గో వంతు మందం ఉండే లోహపు గొట్టం

లండన్, ఏప్రిల్ 21

ఏప్రిల్ 21న ప్రారంభమై మే 4వ తేదీ వరకూ జరిగే ఇంజనీరింగ్, మారిన్ అణుశక్తి ప్రదర్శనలో ప్రపంచమంతటిలోనూ సన్నటి లోహపు గొట్టాన్ని చూపిస్తారు. ఇయిటి వ్యాసము కొలత 0.000788 అంగుళములు. లోపలి వ్యాసము 0.0001 అంగుళములు. మనిషి వెంట్రుకలో నాలుగోవంతుంటుంది.

అఖిలభారత సర్వోదయ సమ్మేళనం సమాప్తి

సర్వోదయ కార్యకర్తల భవిష్యత్కార్యక్రమంపై ప్రకటన

సర్వోదయపురం, ఏప్రిల్ 21

ఏప్రిల్ 18న ఇచటప్రారంభమైన 3 వ అఖిల భారత సర్వోదయ సమ్మేళనము నిన్నటితో సమాప్తమైంది అంతకుపూర్వము భూదానోద్యమ ప్రారంభము, దానిఅభివృద్ధిని సమీక్షించి సర్వోదయ కార్యకర్తల భవిష్యత్కార్యక్రమంపై కొన్ని సూచనలు చేస్తూ ఒక ప్రకటన చేయబడింది.

ఈ ప్రకటన సమ్మేళనము మొదటి రెండురోజులలో జరిపిన చర్చలనాధారము చేసుకొని సిద్ధం చేయబడింది. సర్వోదయ కార్యకర్తలు ప్రజలు మెల్లగా సాంఘిక విప్లవమును చేపట్టునట్లు చేయాలని ప్రకటనలో కోరబడింది.

సర్వసేవాసంఘము ఎన్నికల విషయంలో కనబరచిన అభిప్రాయాల విషయమై ప్రస్తావించి సర్వోదయ కార్యకర్తలు రాజకీయాలలోచిక్కుకోకూడదని సూచించబడింది. అయితే ఓటర్ల కౌన్సిళ్ళద్వారా తమ అభ్యర్థులనే నిలుపుకొనుటకు ప్రజలకు బోధించుటకు గల అవకాశాలనన్నీ వినియోగించుకోవచ్చునట.

గాంధిగ్రాం సమ్మేళనానంతరము దేశంలో సంభవించిన కొన్నిదుస్సంఘటనలను పేర్కొంటూ అస్సాం అల్లరులందు ద్వేషకమైన ప్రాంతీయతత్వం. జబల్‌పూర్ సంఘటన యే పౌరునికైనా భయాందోళనలు కలుగిస్తాయి. అహింసాయుతజాతిగా రూపొందుటలో మనమెంతవరకు కృతకృత్యులమయ్యామో యీ సంఘటనలవల్ల తెలుస్తుంది. ప్రజలలో మార్పువచ్చువరకు యిట్టి దుస్సంఘటనలు జరిగేఅవకాశముంది. వారు పరస్పర నమ్మకం సుహృద్భావము కలిగియుండునట్లు వారికి బోధించాలి. శాంతిసేన, సర్వోదయపాత్ర యిట్టి లక్ష్యాలను కలిగిస్తుందని ఆ ప్రకటనలో యుంది.

భూదానోద్యమాన్ని ప్రస్తావించి అనుకున్నంతగా అది అభివృద్ధిచెందక్కరలేదని ప్రకటనలో పేర్కొనయినది. "అయినప్పటికీ ప్రజలు యీ ఉద్యమానికి తన ప్రోత్సాహమిచ్చారు. భూదానోద్యమము గ్రామపాలన వికేంద్రీకరణకు మంచివాతావరణము కల్పించింది. గ్రామదానములవల్ల సమష్టియాజమాన్య ఉద్దేశము బలపడింది" అని ఆ ప్రకటనలో వుంది.

భూదానములను స్వీకరించి అట్టి భూములను పంపకము చేయుటలో అధిక శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని ప్రకటనలో నొక్కిచెప్పుట జరిగింది.

"ఉత్పత్తి ఆధారాలనుకలిగియుండు ఉత్పత్తిదారుల నుండి ఆర్థిక విప్లవము ప్రారంభమౌతుంది. భూదానోద్యమము తో మనమొక విప్లవాన్ని ఆరంభించాం. బీహార్‌లో దినికిరోజు రోజుకు ప్రాధాన్యం పెరుగుచున్నది. ఖాది గ్రామోద్యోగ పరిశ్రమల కమిషన్, "నయామోడ్" పథకం కొత్త పనులను కల్పించింది. పథకము విజయవంతం చేయుటకు సర్వోదయ కార్యకర్తలు చేయగలిగిందంతా చేయాలి" అని ఆ ప్రకటనలో యుంది

సర్వోదయ కార్యకర్తల ముందు భూదాన, శాంతిసేన, ప్రజా స్వరాజ్ కార్యక్రమం ఉంది. ప్రజలను సక్రమ మార్గాన నడిపి మహాత్మా గాంధి కలగన్న గ్రామరాజ్య స్థాపనకై వారు కృషి చేయాలని సర్వసేవాసంఘం విజ్ఞప్తి చేసింది.

బేసిక్ ట్రైనింగ్ స్కూలు వార్షికోత్సవం

మానుకోట ఏప్రిల్ 21

స్థానిక గవర్నమెంటు బేసిక్ ట్రైనింగ్ స్కూలు వార్షికోత్సవం యీనెల 18 న వరంగల్ లోని ప్రాంతీయ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు మిర్జా సర్ ఫరాజ్ అలీ అధ్యక్షతన మహావైభవంగా జరిగింది. ఈ సందర్భంలో విద్యార్థులచే ఎగ్జిబిషన్ కూడ నిర్వహించబడినది. కార్యక్రమఅధ్యక్షులు విద్యార్థులకు బహుమతులు పంచారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రాంకిషన్‌రావు, మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ వై. పనసారెడ్డి, బి. డి. ఓ మున్సిపల్ ప్రెసిడెంట్ శ్రీ కె గోపాలరావు కార్యక్రమానికి హాజరైన ప్రముఖుల్లో కలరు అధ్యక్షుని ప్రసంగం తరువాత శ్రీ యుతులు వెంకటేశ్వరరావు, గోపాలరావు, పనసారెడ్డి ప్రభృతులు ఉపన్యసించారు. పాఠశాలప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. సత్యనారాయణ సంస్థ వార్షిక నివేదికను ఉత్సవసభలో చదివారు. తర్వాతఆయన వందనసమర్పణ చేసిన మీదట విద్యార్థులచే వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహించబడినవి.

తాండూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రజలనుండి 10 వేలు విరాళం వసూలు

ఆదిలాబాదు, ఏప్రిల్ 21

అసిఫాబాద్ పంచాయత్ సమితి జిల్లాకు క్రింద గల తాండూరు గ్రామంలో ప్రాథమికారోగ్య కేంద్రం ఏర్పాటునకు గాను ప్రజలనుండి విరాళాలుగా 10 వేల రూపాయలు వసూలు చేయబడ్డాయని సమితి అధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు అన్నాజీ తెలిపారు. ప్రాథమికారోగ్య కేంద్ర భవన నిర్మాణానికి రు. 20 వేలు ఖర్చుకాగలదట.

అసిఫాబాద్‌లో 16 వేల విలువగల కరవు పనులు ప్రారంభింపబడి పూర్తయినాయి. ఈ పనుల క్రింద తాండూరు-రాచని, తాండూరు - కాశీపేట రోడ్ల నిర్మాణం జరిగింది. విద్యా పథకాల అమలునకై గత సంవత్సరం సమాచార - టెయిలరింగ్ కేంద్రాలు ఏర్పాటై నిర్వహించబడుతున్నాయి.

మురుగుకాల్వల గట్లు వెంట వ్యవసాయం

నిరోధించబడాలని మేయర్‌కు మెమోరాండం

హైదరాబాద్, ఏప్రిల్ 21

హుసేన్ సాగర్ నుండి వెలువడి ప్రవహించే మురుగునీటి కాలువల ప్రక్కలలో వ్యవసాయాన్ని నిరోధిస్తూ కార్పొరేషన్ వారు తక్షణ చర్యలు గయికొనాలని ఒక మెమోరాండము నగర మేయర్ శ్రీ దుసాజ్‌కు అందజేయబడింది. ఇలా కాలువగట్ల వెంట వ్యవసాయంవల్లనీరునిలిచిపోయి చాలాచోట్ల దుర్వాసన ప్రబలుతున్నదనీ జనాభా సాంద్రతగల ప్రాంతాలలో దీనివల్ల ఆరోగ్య పరిస్థితి లేర్పడుతున్నాయనీ ఆ మెమోరాండములో తెలుపబడింది.

ఈ మెమోరాండం నెహ్రూనగర్ సి. ఐ. బి. సెటెంట్స్ అసోసియేషన్ వారు సమర్పించారు.

క్యూబాలో విదేశీ జోక్యం కూడదు

అంతర్యుద్ధంతో ధ్వంసం కావద్దని క్యూబన్లకు ప్రధాని శ్రీనెహ్రూ హితవు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

క్యూబాలో విదేశాలజోక్యం ఎంతమాత్రం ఉండరాదని యీవేళ లోక సభలో ఒక ప్రకటన చేస్తూ ప్రధాని నెహ్రూ అన్నారు.

క్యూబా పరిణామాల్ని పేర్కొని శ్రీ నెహ్రూ. క్యూబా ప్రజలే తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలనీ ఇతరులు జోక్యం తీసుకోరాదనీ అన్నారు.

భారత ప్రభుత్వం ప్రస్తుత క్యూబా ప్రభుత్వాన్ని పరిగణించింది. క్యూబా ప్రజలు అంతర్యుద్ధంలో నాశనము కావద్దని భారత దేశం కోరుతున్నది అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

లావోస్ లో యుద్ధవిరమణను గురించి ప్రస్తావించి శ్రీ నెహ్రూ దాదాపు యుద్ధవిరమణకు దరిదాపుల్లోనే ఉన్నామనిపిస్తున్న దన్నారు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘము ఢిల్లీలో సమావేశమౌతుంది,ఆతర్వాత 14 రాజ్యాల జెనీవా సమావేశము జరుగుతుంది క్యూబా సంఘటనల మూలముగా లావోస్ సమావేశం కొంత తీవ్రతకు దురదృష్టవశాత్తు గురిఅవుతుంది అని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

క్యూబా యుద్ధంలో అమెరికన్లు ఎవ్వరూ పాల్గొడం లేదన్న కెన్నెడీ ప్రకటనను పేర్కొని శ్రీ నెహ్రూ మొత్తానికి తిరుగుబాటు దారుల్లో కొందరు అమెరికా గడ్డను-డి వస్తున్నారనీ దానితో క్విష్టసమస్య లేర్పడుతున్నాయనీ అన్నారు. ఎవరైనా స్వయంగా ఫలానా చోటికి పోనక్కర లేదు పొమ్మనిప్రోత్సాహపరచవచ్చు. అదే మరికొన్ని వ్యవహారాల్లో మరో విధంగా వినియోగం కావచ్చు అని శ్రీ నెహ్రూ అన్నారు.

అంతర్జాతీయ సమస్యలన్నీ చర్చకు వస్తున్న తరుణంలో క్యూబాలో అంతర్యుద్ధం ప్రబలడం దురదృష్ట విషయమని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించారు.

అమెరికా ఎగుమతి-దిగుమతుల బ్యాంకు

భారతదేశ తృతీయ ప్రణాళికకు సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

అమెరికా ఎగుమతి - దిగుమతుల బ్యాంకు భారతదేశ తృతీయ ప్రణాళికావసరాలను గూర్చి పరిశీలించుచున్నది. ఈమధ్యే మంజూరు చేయబడిన 5 కోట్ల డాలర్ల ఋణంతో సహాయం ప్రారంభింపబడిందనవచ్చు కాని యీమొత్తం 1962 అంతము వరకే వినియోగము కాగలదని భావించబడుచున్నది.

ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రతిపాదించినట్లు భారత దేశమునకు అమెరికా చేయు సహాయంలో బ్యాంకుసహాయం కూడ ఒకభాగం కాగలదని ఆశింపబడుచున్నది. బ్యాంకు ఋణాలను అమెరికా కాంగ్రెస్ నిర్ణయం చేయలేదు అమెరికాలెజిస్లేటరు నిర్ణీత మొత్తము మేరకు అది డబ్బు తీసుకొనుటకు అధికార మివ్వబడింది. కనుక భారత దేశము, యితర అభివృద్ధి చెందని దేశాలకిచ్చు ఋణ సౌకర్యాలలో మార్పు జరిగేఅవకాశముంది. వాషింగ్టన్ సమావేశంలో సహాయపడు రాజ్యాలు భారత దేశమునకు యింకా యివ్వజూపు ఆర్థిక సహాయ విషయమై పరిశీలించును. ఆ సమావేశములో బ్యాంకు ప్రతినిధికూడ ఒకరు పాల్గొంటారు.

వినియోగించబడిన యంత్రములను భారత దేశమునకు విక్రయించుటను ఎగుమతి-దిగుమతుల బ్యాంకు ఋణముతో అధికతరంచేసే సంకల్పంఉంది. ఎన్నో విషయాలలో యీయంత్రాలు భారత దేశమునకుమిక్కిలి ఉపయోగపడుచున్నవి. వెలకూడ తక్కువే. మంచి పరిస్థితిలోనుండి భారతదేశంలో యెచ్చుమైనా స్థాపించుటకు అనువుగా నున్నవి వాషింగ్టన్‌లోని భారతీయ ఆర్థిక సంఘం ఇట్టి యంత్రముల కొనుగోలుకై కలఅవకాశాలను యీమధ్యే పరిశీలించింది.

కాస్ట్రోకు తీవ్ర అనారోగ్యం

గ్రెనేడ్ ప్రేలుడు ప్రమాదంలో గాయపడ్డాడట

మియామీ, ఏప్రిల్ 21

క్యూబా ప్రధాని ఫిడల్ కాస్ట్రో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడనీ తిరుగుబాటుదారుల వర్గాలవారంటున్నారు.

సోమవారంనాడు జరిగిన గ్రెనేడ్ ప్రేలుడు ప్రమాదంలో కాస్ట్రో గాయపడ్డాడనీ, అంతకన్న ఎక్కువ మానసికముగా దెబ్బతిన్నాడనీ వారంటున్నారు.

ప్రస్తుతం కాస్ట్రో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడట. అందుపల్ల ఆయన రైతందిన పరిపాలనా వ్యవహారాలను సాగించేస్థితిలో లేడని తెలుపబడింది.

వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రుల భవిష్యత్తు

వచ్చే నెలలో అధిష్ఠానవర్గము చర్చలు

జలంధర్, ఏప్రిల్ 21

దేశములోని వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రుల భవిష్యత్తును నిర్ణయించే సమస్య కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికొక చికాకుగా ఇప్పుడు రూపొందింది.

కాంగ్రెసు అధిష్ఠానవర్గము తయారు చేస్తున్న జాబితాలో వారి వారి పదవీ కాలముల దృష్ట్యా కొందరు ముఖ్యమంత్రుల పేర్లు చేర్చబడతాయని, మరికొందరి పేర్లు మినహాయించబడతాయని, వచ్చే జనరల్ ఎన్నికలకు ముందే యీ వ్యవహారం పూర్తి చేయబడుతుందని, యిందుకు సంబంధించిన చర్చలు వచ్చేరాబువచ్చే నెలలో ప్రారంభమవుతాయని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి వ్యక్తిగతవోదాలో గతంలో రాష్ట్రమందు అనుసరించిన వైఖరి, వారి వారి ప్రాంతాలలోని రాజకీయ వాతావరణము యీసందర్భములో పరిశీలించబడతాయి. ముఖ్యమంత్రుల భవితవ్యతపై ప్రత్యేకించి యీ క్రింది రెండు హంశాలను పరిశీలించిన మీదట నిర్ణయము తీసుకోబడుతుంది.

ముఖ్యమంత్రులు తమ రాష్ట్రమందు తలెత్తిన క్లిష్ట పరిస్థితులలో సరి అయిన చర్యలు తీసుకొని వారు యేదో విధముగా పరిస్థితులను అధిగమించి రాష్ట్ర విజయాన్ని సాధించినప్పటికీ వారు ప్రదర్శించిన ఉత్సాహము యిటు ప్రజలనుంచి అటుపార్టీ విమర్శలకు గురికావటము అనేవి ముఖ్యముగా చర్చకు రాగవు.

పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, అస్సాం, పశ్చిమ బెంగాల్, ఆంధ్ర, బిహార్, ఒరిస్సా, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులకు సంబంధించిన విషయాలు యేదో ఒక కారణము మీద కాంగ్రెసు అధిష్ఠానవర్గము చర్చించవలసిన సమయ మాసన్నమైనది.

వచ్చే ఎన్నికలలో పోటీకి సిద్ధపడకూడదని సలహాపొందినముఖ్యమంత్రులకు వారికి యేమి ఇవ్వాలన్నది అధిష్ఠానవర్గం ఆలోచించవలసి యున్నది.

వీరిలో కొందరు రాష్ట్రాల గవర్నర్లుగా నియమితులయ్యే అవకాశమున్నది. ఈ విధముగా కొత్త వారిని పాత గవర్నర్ల స్థానములో నియుక్తులను చేయడానికి వీలేర్పడుతుంది ఈ అంశాన్ని కాంగ్రెసు పెద్దలు పరిశీలిస్తారని ఆశించవచ్చు.

అఖిలభారత కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి 10 సంవత్సరాల పాటు అధికారంలో వున్న కాంగ్రెస్ వాదులు పదవులనుంచి వైదొలగి కొత్త వారికి స్థానము కల్పించాలని మొదట్లో చేసిన సూచనను గురించి ఆయన యీ చర్చల సమయములో పట్టిడి తేగలరని తలంచబడుతున్నది.

(నేషన్)

క్షయవ్యాధి సమస్యపై బ్రిటిష్, భారతీయ డాక్టర్ల సదస్సు

5,000 మైళ్ళ దూరం-రేడియో ద్వారా ఏర్పాట్లు

లండన్, ఏప్రిల్ 21

5,000 మైళ్ళ దూరంలో ఉండి బ్రిటిష్, భారతీయ డాక్టర్లు క్షయవ్యాధి సమస్యలను గురించి రేడియో ద్వారా ఏప్రిల్ 28 వ తేదీన చర్చలు జరుపనున్నారు. స్మిత్ క్లైన్-ఫ్రెంచి (ఇండియా) మందుల కంపెనీ ఏర్పాటు చేసింది ఈ చర్చలను.లండన్‌లోని బ్రాంప్టన్ ఆస్పత్రి ముగ్గురు డాక్టర్లూ, ఒక సర్జనూ క్షయవ్యాధి చికిత్స కనిపెట్టే పద్ధతులను గురించి కొంత మంది భారతీయ డాక్టర్లతో చర్చించుతారు. భారతీయ డాక్టర్లు- డాక్టరు బి. బి. యోధ్, డాక్టరు ఎమ్. డి. దేశముఖ్, డాక్టరు జార్జి కాయిలో, డాక్టరు బి ఆర్. బిల్మోరియా, డాక్టరు పి డి. ఆరోరా చర్చలలో పాల్గొంటారు.

ఇంగ్లండ్‌లోనూ, భారత దేశంలోనూ ఇతరులు కూడా యీ చర్చలను వినవచ్చు భారత దేశంలో 1,400 మంది డాక్టర్లూ, వైద్యశాఖ అధికారులూ ఈ చర్చను వింటారని అంచనా.

ఇంత దూరం నుంచి రేడియో ద్వారా ప్రపంచంలో ఇదివరకెన్నడూ చర్చ జరుగలేదు.

బొంబాయిలో ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ జె. పౌచ్. తలెయార్ ఖాన్ ప్రారంభోత్సవం చేస్తారు. లండన్‌లో భారత హైకమీషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రారంభోత్సవం చేస్తారు. ఏప్రిల్ 28 వ తేది మధ్యాహ్నం 2.50 కి ఈ కార్యక్రమం ప్రసారమవుతుంది.

పనిరోజుల నష్టం తగ్గుదల

క్రమశిక్షణ నిబంధనావళి అమలును గూర్చి నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

క్రమశిక్షణ నిబంధనావళి, దాన్ని అమలుపరచే వ్యవస్థ ఎలా పనిచేస్తున్నదీ సమీక్షిస్తూ కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వశాఖ తయారు చేసిన ఒక నివేదిక ను బట్టి 1958, జూన్ మాసంలో ఈ నిబంధనావళి అమలు పరిచినప్పటి నుండీ నష్టపోతున్న పని-రోజుల సంఖ్యలో క్రమంగా తగ్గుదల కన్పిస్తున్నట్లు తెలుస్తున్నది.

1958 సంవత్సరపు మొదటి అర్ధభాగంలో 47 లక్షల మనిషి-రోజులు నష్టంకాగా ఆ సంవత్సరపు రెండవ అర్ధభాగంలో 81 లక్షల మనిషి గంటలు మాత్రమే నష్టంకావడం జరిగింది. ఈ సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చి 1960 సంవత్సరపు రెండవ అర్ధభాగంలో 19 లక్షల మనిషి రోజులు మాత్రమే నష్టమైనాయి.

ఈ నిబంధనావళి మూలముగా సామరస్య పూర్వకమైన పారిశ్రామిక సంబంధాలు నెలకొనడానికి, ఉభయ పక్షాలు తగాదాలు వచ్చినప్పుడు పరిష్కారం కోసం వ్యాయస్థానాలకు పోకుండా ఈ నిబంధనావళిని అనుసరించి తగాదా పరిష్కరించుకోవాలనే అభిలాష క్రమంగా ఎక్కువ అవడానికి వీలు ఏర్పడింది. ఇందుకు ఉదాహరణ మొదట సుముఖంగా లేనప్పటికీ తర్వాత ఈ నిబంధనావళిని ప్రవేశపెట్టిన ఒక బొగ్గుగనుల సంస్థ పేర్కొనబడింది. ఈ నిబంధనావళిని మనస్ఫూర్తిగా అనుసరించిన తరువాత

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం, ఏప్రిల్ 23

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము 7-30 ప్రభావతీ ముస్రిఫ్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30 ఇండియన్ మార్ట్యూన్స్ 8-35 సుబ్బరామంగీత్ 8-45 పిల్లలకు పాటలు 9-00 "లచ్చోంకేలియే" 9-30ప్రసార సమాప్తి.

మ: 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి 1-45 విరామసంగీతం 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం 3-00 విజయవాడ వలె 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్ర సీమ 8-30 ప్రభావతీ ముస్రిఫ్, 9-00 ఆం-వా, 9-15ఉ-వా, 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 షేక్ దావూద్: తబ్లా 10-00 ప్రభావతీ ముస్రిఫ్, 10-30 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

హాయిదాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 పర్వతనేని వీరయ్యచౌదరి 9.30 ప్రసార సమాప్తి

30.96 మీ (9720 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయసంగీతం 2-20 హైదరాబాదు ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

31.12 (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 శంకరాచార్యునిపై కృతులు: స్వర్ణ వెంకటేశ్వర దీక్షితుల రచన, వింజమూరి వరదరాజ అయ్యంగార్ 8 00 హైద్రాబాదు ఎ వలె, 9-15 రాగ లక్షణం 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండర్ నోటీసు

దిగువ మదాహరించిన పనుల నిర్వహించుటకు పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రఖ్యాత కంపెనీలనుండి దిగువ సంతకము చేసిన వారు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

పని పేరు	అంచనా ఖరీదు	డిపాజిట్ పైకం అంచనా ఖరీదులో 1%-	టెండర్ ఫారం ఖరీదు	పూర్తి చేయవలసిన గడువు
రామగుండం రైల్వే స్టేషన్ నుండి గోదావరిఖని వరకు రైల్వే సైడింగ్‌కు కల్వర్ట్స్ & బ్రిడ్జిలు.	2,74,000/- రు.	2,740/- రు.	10/- రు.	టెండర్ అంగీకరించిన తేదీనుండి 18 మాసములు

(1) టెండర్లు 22-5-1961 సా: 5-0 గం. వరకు పంపించవలెను.
(2) టెండర్లు 25-5-1961 సా: 4-0 గం. తెరువబడును.
(3) క్వాంటిటీస్ మరియు స్పెసిఫికేషనుల షెడ్యూళ్ళతో టెండరు ఫారములు, సింగరేణి కాలరీస్ కంపెనీ కార్యాలయం, ఖైరతాబాద్, హైద్రాబాద్ 4, పే మాస్టర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ మరియు ఏజంటు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కాండూర్ డివిజన్, బెల్లంపల్లినుండి 15-5-1961 వరకు పనికి ఎదురుగా చూపబడిన మొత్తము చెల్లించిన కార్యాలయపు పని వేళలలో సా: 2-0 నుండి 5-0 గం. మధ్యన పొందవచ్చును. టెండర్ వెంట, బ్రిడ్జిల టైపికల్ ప్లానులు సప్లయి చేయబడును ఇతర బ్రిడ్జిల ప్లానులు కొత్తగూడెం, బిల్డింగ్ ఇంజనీర్స్ కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును.
(4) కోరబడిన డిపాజిట్ పైకం, పే మాస్టర్ కొత్తగూడెం కాలరీస్, లేక ఏజంట్, కాండూర్ డివిజన్, బెల్లంపల్లిలో నగదులోగాని లేక గవర్నమెంట్ సెక్యూరిటీలలోగాని చెల్లించి, రసీదు టెండరు వెంట జతపరుచవలెను. అట్టి రసీదులేని టెండర్లు చెల్లవు.
(5) గెలుపొందిన టెండరుదారు అగ్రిమెంటు బాండుపై సంతకముచేయు సమయమున అంచనా ఖరీదుపైన 1% కోరబడిన అదనపు డిపాజిట్ పైకము చెల్లించవలెను.
(6) ఈ పనిని పెట్రల్ రైల్వేయొక్క రైల్వే స్పెసిఫికేషనుల ప్రకారం నిర్వహించవలసి యుండును.
(7) ఏ కారణములు చూపక ఏ టెండరయిన పూర్తిగా కాని లేక కొంత భాగముగాని లేక ఏ టెండరయిన లేక పూర్తి టెండర్ల అంగీకరించుటకు దిగువ సంతకము చేసినవారు హక్కుగలిగి యున్నారు.

జనరల్ మేనేజర్

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.

కొత్తగూడెం కాలరీస్ P. O. (ఆంధ్ర ప్రదేశ్)

లాంబ్రెట్టా!



రివర్స్‌గేర్‌తో "F L I" 175 సి.సి.- టిల్టర్ ఛాసిస్
గరిష్ఠ పవర్: 7 B H P: 4,750 R. P. M.
గరిష్ఠ స్పీడ్: గంటకు 62 కిలోమీటర్లు (గంటకు 38 మైళ్ళు)
ఫ్యూయెల్ కన్‌సంప్షన్: 28.5 కిలోమీటర్లు P L T. (గ్యాలన్‌కు 60 మైళ్లు) టాంక్ శక్తి: 11 5 L T (2½ గ్యాలన్లు)

ఆటో రిక్షాలు సరియు రవాణాకు పనికి వచ్చు చిన్న కార్గోలకు జాగా తగియున్నది.
రు. 400-00 చెల్లించి ఆర్డర్లు రిజిస్టర్ చేయించుకోవలెను.
6 నుండి 9 మాసములలోపున (సుమారుగా) డెలివరీ వుండును.

ఇండియన్ కమర్షియల్ కంపెనీ

ప్రయివేట్ లిమిటెడ్.

గిన్‌వాలా బిల్డింగ్ (పూర్వము బాంబే సైకిల్ & మోటార్ ఏజన్సీ లిమిటెడ్ ఉన్న ప్రదేశము) మహాత్మాగాంధి రోడ్ సికింద్రాబాద్.
వర్క్‌షాప్ ఫోన్: 74774. బ్రాంచి మేనేజర్: 78774.

(Saba)

గుడంబాత్రాగి ఒకవ్యక్తి మృతి

హైద్రాబాద్, ఏప్రిల్ 21

గుడంబాను నూర్దుమీరి త్రాగిన ఫలితంగా ఏప్రిల్ 18 న నిజాముద్దీన్ అను ఒక వ్యక్తి మరణించాడు.

నిజాముద్దీన్ యాకూత్‌పురాలో స్పృహతప్పి ఒక హోటలు ముందు పడియుండగా పోలీసు చికిత్సకయి వైద్యాలయములో చేర్చిందట అతడు మళ్ళీ స్పృహలోకి రాకుండానే మరణించాడు. అతని బంధువు లెవరూ లేనందున పురపాలకసంఘ సిబ్బందియే అంత్యక్రియలు జరిపింది.

లండన్‌లో పాటకచేరీ వల్ల వెల్లూరు ఆస్పత్రికి సహాయం

లండన్, ఏప్రిల్ 21

లండన్‌లో ఏప్రిల్ 11 వ తేదీన వెల్లూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజి ఆస్పత్రి సహాయార్థం పాటకచేరీ జరిగినది. ఆల్బర్టు హాలులో జరిగిన ఈ పాటకచేరీలో వెల్లూరు సంస్థల వ్యవస్థాపకురాలు డాక్టరు ఇవాన్స్. స్కడ్డర్ మీద పాటలు గానం చేశారు. డాక్టరు స్కడ్డర్ 90వ యేట క్రిందటి సంవత్సరం మరణించారు.

గాంధి, పటేల్‌లను అనుసరిస్తున్నారా?

కాంగ్రెస్ వాదులు ఆత్మ పరిశోధన చేసుకోవాలని

శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

అహమదాబాద్, ఏప్రిల్ 21

కాంగ్రెస్‌వాదులు, కార్యకర్తలు తాము మహాత్మాగాంధి, సర్దార్ పటేల్ చూపిన మార్గములు ననుసరించుచున్నారేమో ఆత్మ పరిశోధన చేసుకోవాలని నిన్న ఇచట కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుచు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి చెప్పారు.

కాంగ్రెస్ స్థాయి దిగజారిపోయిందని ఆయన ఒప్పుకున్నారు. కాని ప్రతిపక్షాలు ఆరోపణ చేయునంతగా దిగజారి పోలేదని అన్నారు. "నేటికి గూడ ఒక థర్డురేట్ కాంగ్రెస్ కార్యకర్త యితర రాజకీయ పార్టీల నాయకులకన్నా మిన్నయే" అని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ వాదులు ఐక్యతకు, పార్టీ శ్రేయస్సునకు పాటుపడాలని శ్రీ సంజీవరెడ్డి కోరారు.

దేశములో కాంగ్రెస్ వాదులు మార్గదర్శకత్వమునకు గుజరాత్ వైపునకే దృష్టి మళ్ళిస్తారు. అచటి నుండే పూర్వము మనకు గాంధి, పటేల్ ల మార్గదర్శకత్వం లభించింది.

గాంధి టోపీ ధరించి ఐక్యత సమ్మిళిత విషయాలు మాట్లాడినంత మాత్రాన సరిపోదని శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెస్ వాదులను హెచ్చరించారు.

"ఈ రోజుల్లో ప్రజలు తమ విషయమై యెట్టి అభిప్రాయం కలిగియున్నారో తెలుసుకొని వారిని అర్థం చేసుకొనుటకు ప్రయత్నించాలి. ఇతర రాజకీయ పార్టీల వ్యక్తులొకన్నా కాంగ్రెస్ వారిని ప్రజలు అధికంగా విమర్శిస్తారు" అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

మత, వర్గ, భాషాపాతత్వాలు నిర్మూలించబడాలని, అందరమూ ఒకటే అను భావన మనలో రావాలని, భారతదేశములో యెచట నివసించినా ఒకే యింటిలో నివసించునట్లు గ్రహించి అచటి ప్రజలతో కలిసి మెలిసి యుండాలని, సదా మనము ఐక్యత, సేవాతత్వము, సమైక్యత, సత్య-అహింస, తదితర గాంధేయ సిద్ధాంతాలను దృష్టిలో నుంచుకోవాలని శ్రీ సంజీవరెడ్డి కోరారు.

అధికారంలోనున్న కాంగ్రెస్ వాదుల పిల్లల ఆస్తులు

అధికారంలోనున్న కాంగ్రెస్ వాదులు తమ ఆస్తిపాస్తుల వివరాలను సమర్పించాలని యింతకు క్రితం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జారీచేసిన తాకీదును విస్తృతంచేసి వారి భార్యా పిల్లలకు కూడ వర్తింపజేయు విషయమై పరిశీలించాల్సి యుందని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

ప్రజలు తమ పిల్లల భవిష్యత్తునకు ధనం కూడబెడ్తారు. కాంగ్రెస్ వారు తమ పిల్లల భవిష్యత్తునకు వారి పేరనే ఆస్తిపాస్తులను వుంచారు వాటింత వరకు కొందరు సమర్పించిన ఆస్తిపాస్తుల వివరాలను పరిశీలించగా వారి కన్నా వారి భార్యా పిల్లలకే అధిక డబ్బు ఆస్తివున్నట్లు కొన్ని సందర్భాల్లో తేలింది. ఇదొక పెద్ద సమస్యగా తయారైంది కనుక దీని నిని కాంగ్రెస్ కమిటీ పరిశీలించాలని ఆయన అన్నారు.

ఆగ్‌మార్క్ నెయ్యి అంతర్రాష్ట్రీయ రవాణా

హైద్రాబాద్, ఏప్రిల్ 21

రసాయనిక విలువలతో వ్యత్యాసాలుగల నెయ్యి అంతరరాష్ట్రీయ రవాణా పూర్తిగా నిషేధించబడుతుంది. కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ శాలూకు వ్యవసాయ మార్కెటింగ్ సలహాదారు పరిశుభ్రత, నాణ్యానికి చిహ్నముగా చేసే "ఆగ్‌మార్క్" ముద్రవున్న సరుకు అయితే అనుమతించబడుతుంది

1955వ సంవత్సరపు ఆహార కల్తీ నిరోధక నిబంధనలకు సవరణ త్వరలోనే జారీచేస్తారు.

ఒక ప్రాంతంలోని నెయ్యి పరిశుద్ధమైనదైనప్పటికీ, నాణ్యములోనేమి, రసాయనిక విలువలోనేమి యింకొక ప్రాంతపు నెయ్యితో పోలిస్తే తేడా లుండవచ్చు. ఇప్పుడు తలపెట్టిన సవరణమేరకు ఒకప్రాంతములో ఉత్పత్తి అయిన సరుకు అది దిగుమతిచేసే ప్రాంతములోని ప్రమాణాలకు భిన్నముగా ఉంటే ఆ ప్రాంతములో "ఆగ్‌మార్క్" ముద్రవుంటే తప్ప విక్రయించరాదు.

ఆగ్‌మార్క్ పద్ధతి క్రింద నెయ్యి నాణ్యనిర్ణయ సౌకర్యాల కల్పనకు ప్రస్తుతము ఉత్తరప్రదేశ్ బీహారు రాష్ట్రాలలో వున్న పథకము యితర రాష్ట్రాలకు కూడా విస్తరింప చేయబడుతుంది.

నెయ్యి ప్రస్తుతము రెండు రకాల క్రింద-ప్రత్యేక రకము, సాధారణ రకము - బ్రాండ్ చేయబడుతున్నది "స్టాండర్డు గ్రేడు" అన్న మూడో రకము ఇప్పుడుప్రవేశ పెడుతున్నారు.

కోవూరులో బాతుల పెంపకం కేంద్రం

మూడవ ప్రణాళికలో 75 వేల ఖర్చుతో ఏర్పాట్లు

కోవూరు, ఏప్రిల్ 21

రాష్ట్ర పశుసంవర్ధక శాఖాధికారి శ్రీ సి. కృష్ణారావు యీనెల 17 న యిక్కడ మాట్లాడుతూ తృతీయ పంచవర్ష ప్రణాళిక సదకంక్రింద రూ. 75 వేలు ఖర్చుతో బాతులపెంపకపు క్షేత్రం కోవూరులో నెలకొల్పబడుతుందన్నారు.

శ్రీకృష్ణారావు 17 వ తేదీ ఉదయము యిక్కడ పశువుల ఆస్పత్రిభవనానికి శంకుస్థాపనచేస్తూ చేసిన ప్రసంగంలో యీతీర్థాలలో మూడవ ప్రణాళిక కాలంలో అమలు జరుపుటకు యిలాంటి రెండు పథకాలు ఒక ఎకరము భూమి విరాళంగా లభిస్తే కేటాయించబడగల వన్నారు. అప్పుడు సభలో కూర్చొనివున్న వారిలో శ్రీ వేమారెడ్డి హరిశ్చంద్రారెడ్డి లేచి ఈ పథకాలు అమలుజరుపుటకు అవసరమయ్యే భూమిని విరాళంగా యివ్వడానికి తమ సంసిద్ధతను తెలిపారు.

శ్రీ పి. కృష్ణారావు శంకుస్థాపన చేసిన పశువుల వైద్యశాల భవనం ప్రజల విరాళాలతో నిర్మించబడుతుందని, దీని నిమిత్తం యింతవరకు రు. 6 వేలు విరాళ మిచ్చి భవననిర్మాణంకై వసూలు చేసే మొత్తములో లోటు పడే సొమ్మును భరించుటకు సమ్మతించిన శ్రీ వల్లమరెడ్డి బలరామరెడ్డి పేరు భవనానికి పెట్టబడుతుంది. ఈయన యింతకు ముందు కనకర్తిపాడు, కోవూరులో ఆస్పత్రులు నిర్మించడానికి రు. 12 వేలు, రూ 25 వేలు విరాళ మిచ్చారు. పశువైద్యశాల భవన నిర్మాణానికి రూ. 8 116 లు విరాళమిస్తానని శ్రీ బూర్ల రంగారెడ్డి సభలో ప్రకటించారు శ్రీ కృష్ణారావు ప్రసంగించిన తర్వాత పశువుల ఆస్పత్రి నిర్మాణ సంఘ కోశాధికారి భవన నిర్మాణానికి సంబంధించిన విషయాలను వివరించారు. నెల్లూరు జిల్లా పరిషత్ సభ్యులు శ్రీ కోడూరు శ్రీనివాసులు రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీ సన్నపరెడ్డి చంద్రశేఖర రెడ్డి వందన సమర్పణచేశారు.

గద్వాల వీధిలో వ్యాఘ్ర విహారం!

సర్కస్ డేరానుండి సరాసరి కాఫీహోటల్‌కు రాక

(మావిలేఖరి)

గద్వాల, ఏప్రిల్ 21

ఈ నెల 19 వ తేది బుధవారం రాత్రి సుమారు పదిగంటల ప్రాంతంలో, యిక్కడికి వచ్చియుండిన ఒక సర్కసు కంపెనీవారి పెద్దపులి అకస్మాత్తుగా తప్పించుకొని బయటపడి పట్టణంలో విహారానికి బయలుదేరింది

సర్కసు డేరాలలోనుంచి బయటపడి సరాసరి పూరిలోనున్న ఒక కాఫీ హోటలు మెట్లదగ్గరికి చేరింది. అప్పటికే యీ వార్త పొక్కి నూర్లజనం వెంటబడినారు. జన సమ్మర్దంతో ఆ హోటలు ప్రక్కనే వుండే ఒక బట్టల దుకాణంలోకి దూరింది అంగడివాళ్ళు యిళ్ళకు పోవడానికని సిద్ధపడుచున్నారు. అంగడిలోకి దూరేసరికి పెద్దపులి; భయంతో అంగట్లో వున్నవాళ్ళు యెలాగో తప్పించుకొని బయటపడ్డారు.

బట్టలుంచబడిన ఒక బీరువా అద్దాలలో తన ప్రతిబింబం చూచుకొనే సరికి అక్కడ ప్రత్యర్థి నిలబడ్డాడనుకొని యెక్కడలేని ఆవేశం కలిగి ఆ పెద్దపులి బీరువావైకి దూకి తలతో ఢీకొనింది. ఆ అద్దాలు ముక్కలు ముక్కలైనవి అవి గుచ్చుకొని పెద్దపులి తలగాయపడింది. నెత్తురు ధారలు కట్టి బీరువాలోని బట్టలు కొన్ని తడిశాయి. ఇంతలో సర్కసువారు హుటాహుటిగా వెళ్ళి యెలాగో దానిని పట్టుకొని పోయినారు. యెవరికీ యే ప్రమాదాలూ జరుగలేదు.

నేపాల్ రాజుకు చైనా ఆహ్వానం

ఖాట్మాండు, ఏప్రిల్ 21

నేపాల్ రాజు మహేంద్రకు చైనాను దర్శించవలసిందిగా ఆహ్వానమందిందట. ఆయన యీ విషయములో ముందు ముందు తగు వాతావరణ మేర్పడినపుడు నిర్ణయముచేయదలచినట్లు నిన్న నేపాల్ రేడియో ద్వారా మాట్లాడుచూ ప్రకటించారు.

నేపాల్ - భారత సంబంధాలను గురించి మాట్లాడుచూ నేపాల్-భారత దేశమునకు వ్యతిరేకముగా యెప్పుడూ ప్రవర్తించదని అందుకు కారణము రెండు దేశాల మధ్యగల మత, సాంస్కృతిక సన్నిహితత్వమే నని మహేంద్ర అన్నారు.

నిర్బంధములో నుంచబడిన రాజకీయ ఖైదీల విషయము ప్రస్తావించి వారు నిజమైన ప్రజానాయకులనీ, అయినా జాతీయాభివృద్ధి కార్యక్రమాల్లో వారు హృదయపూర్వకముగా సహకరించినచో అట్టి సహకారమును సర్వదా ఆహ్వానిస్తామని ఆయన చెప్పారు.

ప్రజాస్వామ్యంలో ఏ వృత్తివారికైనా పౌరశిక్షణ ముఖ్యం

కలకత్తా, ఏప్రిల్ 21

ఏ చదువులు చదువుకునే విద్యార్థికైనా ఆ చదువుతోపాటు అతనిని సత్పౌరునిగా తయారుచేసే చదువు ముఖ్యంగా ఉండి తీరాలని మా గట్టి విశ్వాసం. మా రాజకీయ వ్యవస్థలో వోటరు చదువుకొన్నవాడై ఉండటం అవసరం కావటమేఇందుకు కారణం- విశ్వవిద్యాలయపు చదువుల్లో గానీ, లేక వృత్తి విద్యలోగానీ ఏదులోనైనా సరే ఇది మౌలికంగా ఉండి తీరాలి" అని మద్రాసు అమెరికా సమాచార కార్యాలయం ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ మేనార్డు ఫోర్టు కలకత్తాలో పశ్చిమ బెంగాల్ మాస్టర్ ప్రింటర్ల సంఘ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ ఫోర్టుకి ముద్రణ ప్రచురణ పరిశ్రమల్లో చాలకాలం అనుభవం ఉన్నది. అనేక అమెరికన్ హైస్కూళ్ళకు, విస్కాన్సిన్ యూనివర్సిటీకి ఈ రంగంలో సలహాదారుగా కూడా ఆయన పనిచేశారు.

హైస్కూలు విద్యార్థులలో యూనివర్సిటీ చదువులకు వెళ్ళగోరేవారికి వృత్తులు స్వీకరించగోరే వారికి హైస్కూల్లో ఎట్లా సమగ్రమైన చదువులు లభించేట్లు చేస్తారో శ్రీ ఫోర్టు వివరించారు. ఈ రెండు రకాల విద్యార్థులకీ సాధారణ అంశాలు బోధించ బడతాయి. కొంతకాలం తరువాత వృత్తి విద్యలు నేర్చేవిద్యార్థులు తమ వృత్తికి సంబంధించిన చదువుల మీద దృష్టిని కేంద్రీకరిస్తారు. ఇందువల్ల యూనివర్సిటీలకు వెళ్ళని వారికి కూడా విస్తృతమైన విద్య అబ్బుతుంది. దేశానికి తమ వంతు సేవ చేయటంలో ప్రజాస్వామిక బాధ్యతలు నెరవేర్చటంలో శిక్షణ లభిస్తుంది.

వృత్తి శిక్షితులను ఉత్పత్తి కార్మికులుగా చేసివేసే ప్రయత్నంఎన్నడూ జరగదనీ, వారి అభిమాన అంశానికి సంబంధించిన లగువు విగువున్నీ తెలియ జేయటం మాత్రం జరుగుతుందనీ శ్రీ ఫోర్టు చెప్పారు.

ఒక యువకుడికి ముద్రణ పట్ల ఆసక్తిఉంటే ముద్రణకు సంబంధించిన విషయాలన్నీ అతనికి నేర్పబడతాయి అతడు హైస్కూలు చదువు పూర్తిచేసి వృత్తిలో ప్రవేశించినప్పుడు పౌరుడుగా తన బాధ్యతలు తెలుసుకున్నవాడుగానే కాక తనకు ఇష్టంఉన్న వృత్తిని గురించి పూర్తిగా తెలుసుకున్నవాడై ఉంటాడు. అతడికి పరిజ్ఞానం ఉన్నందుననూ అతడు తమ కార్మిక బలగంలో పనిచేయటానికి పనికి వస్తాడు గనుకనూ యజమానులు అటువంటి వ్యక్తిని సంతోషముతో తీసుకొంటారు. అప్పటికిఅతడు నేర్చుకునే దశలో ఉంటాడు. యజమానులు అతనికి ముద్రణలో ఏదో ఒక రంగంలో అప్రెంటిస్‌షిప్ ఇవ్వటానికి సంతోషంతో అంగీకరిస్తారు.

"ముద్రణ విద్యఅనేది ఒక చోట ముగిసేదికాదు. ఈ పరిశ్రమకు పనికి వచ్చేవారిని తయారు చేయటానికి వీలుగా ఈ కోర్సును ఎప్పటికప్పుడు సవరించుకోవటంలో ఈ పరిశ్రమకు పెద్ద బాధ్యత ఉంటుంది. ఇందువల్లనే పరిశ్రమ సలహా రూపంలో ట్రెయినింగ్ సంస్థలతో చాల వరకు సహకరిస్తుంటుంది" అని శ్రీ ఫోర్టు చెప్పారు.

భారత, నార్వేదేశాల మధ్య స్నేహ సంబంధాల పెంపుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ఈవేళ ఆస్లోలో భారత-నార్వే దేశాలమధ్య ఒక సాంస్కృతిక ఒడంబడిక జరిగిందనీ, ఒడంబడిక పత్రంపై నార్వేలోని భారత రాయబారి శ్రీ వి ఎమ్.ఎమ్. నాయర్, నార్వే విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ హాల్వార్డ్ లాంజి సంతకాలుచేశారనీ భారత ప్రభుత్వ శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖ ఒక పత్రికా ప్రకటనలో వెల్లడిచేసింది.

భారత-నార్వేలలో వైజ్ఞానిక, కళా, శాస్త్ర, సాంకేతిక పారిశ్రామిక రంగాలలో సాధించిన విజయాలను గురించీ, ఈదేశాలలోని ప్రజల జీవన పద్ధతులను గురించీ సాధ్యమైనమేరకు పూర్తిగా ఈఉభయదేశాలు తెలుసుకోడానికి ఈఒడంబడిక వీలుకలిగిస్తుంది.

బియ్యం కంట్రోలు ఉత్తర్వు రద్దు

హైద్రాబాదు, ఏప్రిల్ 21

1960 అక్టోబరు 1 వ తేదీ భారత అసాధారణ గెజెటు (2 వ భాగం, సెక్షను 3, సబ్ సెక్షను 1) లో ప్రకటించబడిన 1960 వ సంవత్సరపు బియ్యం, పప్పు (ఆంధ్ర ప్రదేశ్) ధర కంట్రోలు ఉత్తర్వును కేంద్ర ప్రభుత్వము రద్దుపరిచింది ఈరద్దు తక్షణమే అమల్లోనికి వస్తుంది.

జబల్పూరులో పాకిస్థానీయుని అరెస్టు

జబల్పూరు, ఏప్రిల్ 21

భారతభూభాగంలో నిర్ణీతసమయానికి మించి నివసించినందుకు పోలీసులు మున్నాఖాన్ అనబడే నూర్ ఖాన్‌ను అరెస్టుచేశారు ఈతడు పాకిస్తానీయుడు.

6 వ సంయుక్త వారము

లలితకళానికేతన్

భక్త

జయదేవ

(తెలుగు)

సాగర్ - హైద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 3-0, 6-15, 9-30.

మరియు రామా- వరంగల్

(Trupix) విజయ విడుదల.

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్

టెండర్ నోటీసు

గడువు పొడిగింపు

ఇంటర్నల్ పంపుహౌజ్‌నందు విద్యుచ్ఛక్తి ఏర్పాటు చేయుటకు కోరబడిన టెండర్లు పంపవలసిన ఆఖరు తేది 1961వ సం: మే నెల 12వ తేదీ మధ్యాహ్నం 3 గం. ల వరకు పొడిగింపబడింది. టెండర్లతోబాటు రు. 165/- డిపాజిట్ పైకం కూడా పంపవలయును. ఇతర నియమములలో మార్పులేదు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్

రీజనల్ రిసెర్చి లేబొరేటరి, హైద్రాబాద్-9.

రాష్ట్రపతిచే ఉత్తమ బహుమతి నొందిన మహోజ్వల హిందీ చిత్రము.

8000 అడుగుల పొడవుగల ఆకర్షణీయ గాథ మరియు ఇంపైన పాటలతో నిండిన ఉత్తమ చిత్రం.

"ఐ ఇషక్ యే దునియా వాలే బేకార్ కి బాతే కర్తే హై"

38 వ వారము

కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైద్రాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం:

మరియు జిల్లా ముఖ్య కేంద్రములలో నడుచుచున్నది.

(Bahar) —జెమినీ విడుదల.

విజయవంతమైన 6 వ వారం

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: వీనారాయ్, ఆపాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.

బసంత్ — హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్‌వద్ద) నేడు 3 ఆటలు 3-30, 6-30, 9-30.

అజంతా — సికింద్రాబాద్ నేడు 3 ఆటలు 3-15, 6-15, 9-15

బసంత్ టాకీస్‌లో ఆటలసమయాల్లో ఉన్నతతరగతులకు అడ్వాన్సుబుకింగ్

(Bahar)

నేటి రాత్రి — నేటి రాత్రి

రెండు సినిమాలలో ప్రేక్షకులతో నిండిపోతున్నవి.

మరొక మహత్తర సాంఘిక చిత్రమును సమర్పించుచున్నారు.

ప్రసాద్ ప్రొడక్షన్స్: ససురాల్

తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, లలితాపవార్, అన్వర్ హుస్సేన్, సుఖాఖోలె, జయశ్రీ గాడ్‌కర్, ధుమల్.

ఒకే పర్యాయము:

రాయల్ — హైద్రాబాద్ — ఆటలు: 12-00, 3-15, 6-30, 9-30

ప్యారడైజ్ — సికింద్రాబాద్ — ఆటలు: 3-15, 6-30, 9-30

(Trupix) —ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

నేటి బంగారు వెండి వివరాలు

మెసర్స్ కల్వకుంట్ల నారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు ఫోన్ నెం. 4413

హైదరాబాద్, ఏప్రిల్ 21

(క్వింటల్ ధరలు)

వానకాలాలు	57-00 59-50
గర్కులు	51-00 58-00
పొలక్కులు	56-00 58 50
24 నంబర్లు	63.50 64.50
ఒంగారుపీగెలు	68 00 71-00
గుజ్జలు	59 00 60.50
గొప్పెలియ్యం	49-00 51-00
కుసుమలియ్యం	58-00 60-00
దొడ్డలియ్యం	52-00 54-50
వెంబర్లు కొ.	55-0 59-00
పాంబర్లు	68-00 71-00
కొత్త పాంబర్లు	68-00 69-00
నూకలు	81-00 89-00
వరంగల్ పాం. పా.	75-50 76-00
బిన్ని గోధుమలు	53-00 56-00
శర్బతి గోధుమలు	
కుస్మలు	53-00 55-00
కందులు పెద్దవి	40-00 42-00
కందులు చిన్నవి	37-00 40-50
మినుములు	52-00 55-00
సెనగలు	44 00 45-50
బెల్లం కొ.	24-00 26 00
పెసర్లు కొ.	58-00 60-00
తొగరి కొ.	86-00 87-50
తొగరి కొన్నలు	83-00 84-50
మిరపకాయలు	95-00 170-00
పసుపు	84-00 95 00
ఉల్లిగడ్డ కొ.	9 00 13-60
వింతపండు కొ.	60.00 89-50
నల్ల పులువలు	83-50 84 50
తెల్లనువ్వులు	150-00 165-00
సర్దలు	86-00 88-00
పెద్ద కందిపప్పు	55-00 56-00
చిన్న కందిపప్పు	51-00 52-00
శెనగపప్పు	51-00 53-00
పెసరపప్పు	74-00 76-00
మినుపపప్పు	71-00 72-00
ఆముదాలు	65-00 66-00
ఇంగుపింటి	43-00 44-00
ఇలాతిచాన చి. 1	84-00 87-50
యెర్ర నువ్వులు	
యెర్ర బొబ్బర్లు	
అల్లం	50-00 70-00
యెల్లిగడ్డ	50-00 65-00
పల్కునూనె	21-00 21-06
ధనియాలు	80.00 86-00
అలుగడ్డ	3-50 3-75

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 21

ప్రారంభం	32-69
ముగింపు	32-80

బావి తవ్వుతూ గాయపడినవ్యక్తి

హైదరాబాదు, ఏప్రిల్ 21

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తికి చెందిన రాములు అనే కార్మికుడు గాయాలకు గురిఅయిన కారణాన అతనిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు.

రాములు బావి తవ్వుచుండగా అతనిమీద కొన్ని రాళ్ళుపడ్డ కారణాన గాయాలు తగిలాయని యిప్పుడు అతని ఆరోగ్య పరిస్థితి అభివృద్ధి చెందుతోందని తెలుస్తున్నది.

నగర వార్తలు

నగరంలో వాహనాల రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ

నగరంలో గత 18 రోజులలో 80 వేల వాహనాల రిజిస్ట్రేషన్‌ను ట్రాఫిక్ పోలీసుశాఖ పునరుద్ధరించింది. ఈ వాహనాలలో 14 వేలు మోటారుకార్లు, మోటారుసైకిళ్ళు చేరివున్నవి. యింకా 16వేలు ప్రయివేటు కార్లు, ఆర్. టి. సి. బస్సులు కారేజి, టాక్సీ కార్లు, ఆటోరిక్షాలు లారీలు వున్నవి. వాహనాల రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కొరకు పోలీసు కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా 5 కౌంటర్లు ఏర్పాటుచేయబడినవి. ఈ కార్యక్రమం మే 15 వరకు నిర్వహించబడుతుంది.

రాఘవకళాసమితి ప్రారంభోత్సవము

కళా ప్రపూర్ణ రాఘవకళాసమితి (కాకినాడ) కు హైదరాబాదులో అనుబంధసంస్థ 16వ తేదీ ఏర్పాటైంది. శ్రీ కస్తూరి శివప్రసాదరావు అడ్వొకేటు (సుప్రీంకోర్టు) ఈ అనుబంధ సంస్థకు అధ్యక్షులు.

సరోజినీనాయుడు హాలులో జరిగిన ఈప్రారంభోత్సవంలో ప్రఖ్యాత సినీదర్శకులు శ్రీ తాపీచాణక్య కళాప్రపూర్ణ బళ్లారి రాఘవుని చిత్రాన్ని ఆవిష్కరించారు. ప్రఖ్యాతసాహితీవేత్తలు శ్రీ బోయిభీమన్న ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహించారు. శ్రీ నటరాజ రామకృష్ణ మాట్లాడుతూ కళా ప్రపూర్ణ రాఘవకళా సమితి (కాకినాడ)వారి పూర్తివివరాలను వారి గత చరిత్రను వివరించి అనుబంధ సంస్థను ఆశీర్వదించారు. అనుబంధ సంస్థ సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు యల్లప్పశాస్త్రి నరసింహరాజు వందన సమర్పణ చేశారు. తరువాత రాఘవకళా సమితివారు "మనస్తత్వాలు" "దిష్టిబొమ్మలు" నాటికలను ప్రదర్శించారు. శ్రీ స్థానం నరసింహారావు నాటికాప్రదర్శనలను కొనియాడారు. సికింద్రాబాదులో దొంగసారా వ్యాపారస్తుల అరెస్టు

అసిస్టెంట్ పోలీసుకమిషనర్ శ్రీ బి. రంగనాయకులు ఆధ్వర్యాన పోలీస్ సిబ్బంది సికింద్రాబాదు నగరంలో జరిపినదాడి సందర్భంలో దొంగసారాయి వ్యాపారం చేస్తున్న 12మంది పట్టుబడ్డారు. మోటారు వాహనాల నిబంధనలను అతిక్రమించిన ముగ్గురు మోటారు డ్రైవర్లను పోలీసులు నిర్బంధించారు. దొంగతనముగా మద్య వ్యాపారంసాగిస్తున్న గోపాలపురం పోలీసుస్టేషన్ పరిహద్దులలో జరిపిన దాడులలో ముగ్గురిని మహంకాళి సర్కిల్ ప్రాంతంలో 7 గురిని పోలీసు ఉద్యోగులు నిర్బంధించారు. ఇక్కడ పోలీసులు చాల దొంగసారాయిని స్వాధీనం చేసుకొని, అరెస్టు అయిన వారిని తర్వాత బెయిలుమీద వదలటం తటస్థించింది.

బజార్లలో అక్రమంగా ప్రవర్తిస్తున్న 12 మందిని పోలీసులుఅరెస్టు చేశారు. ఒక హోటల్ మేనేజర్ మీద ప్రాసిక్యూషన్ కేసుపెట్టటం జరిగింది.

సైనికుల పింఛన్లు

కేంద్ర ప్రభుత్వం మే 5 వ తేదీని సెలవు దినముగా ప్రకటించినందువల్ల ఆరోజు సైనికుల పించన్ల చెల్లింపు కార్యాలయం మూయబడి యీ క్రింద సూచించిన తేదీలలో పించన్లు యివ్వబడునని సైనిక చెల్లింపు అధికారి తెలియజేయుచున్నారు.

మగవారికి:- క్రెజరీ వరుస నెం. 1814నుంచి 1990 వరకు 11-5-61 గురువారంనాడు ఆడవారికి:- క్రెజరీ వరుసనెం. 7708 నుంచి 7890 వరకు 11-5-61 గురువారంనాడు.

రోడ్ రోమియోల నిర్బంధం

ఆబిడ్‌రోడ్డు పోలీసు సిబ్బంది యీ నెల 19 న ఒక మంగలిని, ఒక వంటవానిని నడిబజారులో ఆడపిల్లలను వేధిస్తున్నందుకు నిర్బంధించింది.

ఒక ఆంగ్లోయిండియన్ యువతి ఆబిడ్‌రోడ్డుమీదుగా పోతుండే సమయంలో ఒక మంగలి పోజులు పెడుతుండగా యీదృశ్యాన్ని అనుకోకుండా ఒక పోలీసు అధికారి గమనించి ఆరోడ్డు రోమియోను నిర్బంధంలోకి తీసుకొన్నాడు

తర్వాత జరిగిన సంఘటనలో ఉద్యోగంనుంచి బర్తరఫు అయిన వంటవాడు తనపాతయజమానికూతురుపై ప్రేమ వెళ్ళబోస్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు.

క్యూబాను కమ్యూనిస్టులకు వదిలిపెట్టి ఘోర్చోబోము

అమెరికా అధ్యక్షుడు కెన్నడీ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 21

క్యూబాను కమ్యూనిస్టులకు వదిలిపెట్టి అమెరికా ఊరకుండదలచలేదని అమెరికా అధ్యక్షుడు కెన్నడీ నిన్న ఒక ప్రసంగంలో పేర్కొన్నాడు.

వార్తా పత్రికా సంపాదకుల అమెరికా సంస్థ వార్షిక సమావేశంలో ప్రసంగానికి కెన్నడీ తాను తయారు చేసిన ప్రసంగ పాఠంలో క్యూబా సమస్యను పేర్కొని క్యూబాలో దండయాత్ర పిమ్మట అమెరికా ఏకపక్ష నిర్ణయం తీసుకొని జోక్యం కలిపించుకోడం అమెరికా సంప్రదాయాలకూ, అమెరికా అంతర్జాతీయ బాధ్యతలకూ సరిపడని విషయమన్నాడు. కాని మన నిగ్రహానికి అంతం ఉండదని కూడా ప్రపంచానికి వెల్లడి కానివ్వండి అని కెన్నడీ అన్నాడు.

ఆసియా కాందిశీకులకు శిక్షణ నిధినుంచి సాయం

లండన్, ఏప్రిల్ 21

జోర్డాన్ భారతదేశములోని కాందిశీకులకు "శిక్షణ నిధి"నుంచి ఏ విధంగా సహాయ పడవలసినది ఆయా దేశాలలోని అధికారులతో చర్చించి ఆ నిధి కాలూకు విదేశాల సహాయ సంఘం అధ్యక్షురాలు అలెగ్జాండ్రా యెట్‌క్లెఫ్ సతి లండన్‌కు తిరిగివచ్చారు. బ్రిటన్‌లో 1919 లో ఏర్పడినది. ఐరోపా, ఆసియా, ఆఫ్రికాలలోని 12 దేశాలలో ఇప్పుడు పనులు జరిపిస్తున్నది.

టిబెట్ పిల్లలకు ఏ విధంగా సహాయ పడ లేనదో అంశంగురించి భారతదేశంలో ప్రధాని శ్రీ నెహ్రూతోనూ, ఇతర అధికారులతోనూ అలెగ్జాండ్రా సతి చర్చించారు. ఈ నిధి (ఇచ్చే) డబ్బుతో భారతీయ పిల్లలకోసం సిమ్లాలో ఒక కేంద్రము నెలకొల్పుతారు. భవన నిర్మాణానికి భారత ప్రభుత్వం యత్నిస్తున్నది.

లారీప్రమాదంలో గాయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 21

మెదక్ జిల్లా చీకుల్ గ్రామస్థుడు శ్రీ మల్లయ్యగౌడ్ గత సోమవారం నాడు రామాయన్‌పేట-నారాయణరోడ్డుమీద జరిగిన లారీ ప్రమాదంలో గాయపడగా ఆయనను చికిత్సనిమిత్తం ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు.

ఈప్రమాదంలో మల్లయ్య రెండు కాళ్ళకు దెబ్బలు తగిలాయి. ప్రమాదం జరగడానికి గలకారణాలను గురించి పోలీసుసిబ్బంది దర్యాప్తు సాగిస్తున్నది.

లియాకత్ అలీఖాన్ అధ్వర్యాన పోలీస్ సిబ్బంది సికింద్రాబాదు నగరంలో జరిపినదాడి సందర్భంలో దొంగసారాయి వ్యాపారం చేస్తున్న 12మంది పట్టుబడ్డారు. మోటారు వాహనాల నిబంధనలను అతిక్రమించిన ముగ్గురు మోటారు డ్రైవర్లను పోలీసులు నిర్బంధించారు. దొంగతనముగా మద్య వ్యాపారంసాగిస్తున్న గోపాలపురం పోలీసుస్టేషన్ పరిహద్దులలో జరిపిన దాడులలో ముగ్గురిని మహంకాళి సర్కిల్ ప్రాంతంలో 7 గురిని పోలీసు ఉద్యోగులు నిర్బంధించారు. ఇక్కడ పోలీసులు చాల దొంగసారాయిని స్వాధీనం చేసుకొని, అరెస్టు అయిన వారిని తర్వాత బెయిలుమీద వదలటం తటస్థించింది.

బజార్లలో అక్రమంగా ప్రవర్తిస్తున్న 12 మందిని పోలీసులుఅరెస్టు చేశారు. ఒక హోటల్ మేనేజర్ మీద ప్రాసిక్యూషన్ కేసుపెట్టటం జరిగింది.

భద్రాచలంవద్ద గోదావరి వంతెన నిర్మాణం

హైదరాబాద్, ఏప్రిల్ 21

గత మార్చి 30 వ తేదీ "డెక్కన్ క్రానికల్"లో "గోదావరి వంతెన నిర్మాణాన్ని" గూర్చి ప్రచురింపబడిన వార్తలో ఇచ్చిన సమాచారం పూర్తిగా నిరాధారమైనదనీ, అసత్యమైనదనీ ప్రజల సమాచారార్థమై ప్రభుత్వం స్పష్టంచేస్తున్నది. 1959 వ సంవత్సరం మొదట్లోనే ప్రభుత్వం ఆమోదం పొందిన యీ పథకాన్ని శీఘ్రగతిని అమలుపరచే ఉద్దేశంతో, యీ పని అంచనాలకు భారత ప్రభుత్వంనుంచి సాంకేతికమైన ఆమోదం లభించని పూర్వమే ప్రభుత్వం యీ పనికి చాఖలైన కెండర్లను, ప్రభుత్వ కన్సల్టింగ్ ఇంజనీరు శ్రీ ఎల్. వెంకట కృష్ణ అయ్యర్, నీటి వనరుల విభాగం చీఫ్ ఇంజనీరు, శ్రీ ఎ ఆర్. వెంకటరామన్, రహదార్ల విభాగం చీఫ్ ఇంజనీరు శ్రీ ఎన్. దుర్గా నీలతో కూడుకున్న సాంకేతిక సంఘం చేత పరిశీలన జరిపించింది. ఈ సంఘం చేసిన సిఫార్సులను పురస్కరించుకొని కెండర్లన్నింటిలోకి ఆమోద యోగ్యంగా వున్న మెసర్స్ పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ ప్రయివేటు లిమిటెడ్ వారి కెండరును ప్రభుత్వం ఆమోదించింది. పని ప్రారంభించబడినదికూడ. మెస్సర్స్ పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ ప్రయివేటు లిమిటెడ్ బొంబాయిలోని ప్రసిద్ధ సంస్థ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల సొరంగం పనులనూ, హైదరాబాదులో జాతీయ ప్రదర్శన మందిరం నిర్మాణాన్నీ వీరు చేపట్టారు. రహదార్ల శాఖకు చెందిన ఒక ప్రత్యేక డివిజను యీ వంతెన నిర్మాణ వ్యవహారాలను పర్యవేక్షిస్తూ యీ పనులు ఐ. ఆర్. సి. బ్రిడ్జి కోడ్, ఐ.ఎస్.ఇ. స్పెసిఫికేషన్ల ననుసరించి జరుగునట్లు చూస్తున్నది. ఈ వంతెన వద్ద జరుగుతున్న పని ప్రమాణం విషయమై భారత ప్రభుత్వం ఎప్పుడూ ప్రస్తావించడం జరగలేదు.

పురాతత్వశాఖ డైరెక్టర్ పైరిట్

హైదరాబాద్, ఏప్రిల్ 21

పురాతత్వశాఖ డైరెక్టర్ ఆర్డర్లకు వ్యతిరేకముగా అదేశాఖలోపనిచేయుచున్న ఒక సెకండు గ్రేడుపైపిస్టు 1960 డిసెంబర్ 19 న ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో రిట్ దాఖల్ చేశాడు.

తాను సీనియర్ అయినా తన ప్రమోషన్‌ను అవివుంచి ఆంధ్రప్రాంతమునకు చెందిన ఒక జూనియర్ ఉద్యోగిని సూపరిండెంటెంట్‌గా ప్రమోట్ చేసి తన ప్రమోషన్‌కు భంగం కలిగించబడిందని, అవిషయమై విద్యాశాఖ సెక్రటేరియేట్‌లో అపీల్ చేయగా తన అపీల్‌ను వ్యాయరీత్యా పరిశీలించుటకు బదులు పురాతత్వశాఖ డైరెక్టర్ చే 1960 జూలై 2 నుండి సస్పెన్షన్‌లో నుంచబడినట్లు శ్రీ మహమ్మద్ యూనస్ రిట్‌లో పేర్కొన్నాడు. అంతేగాకుండా ఈ రోజువరకు శ్రీ యూనస్‌సస్పెన్షన్ కారణాలను అధికారులు ఆయనకు తెలుపలేదు విద్యాశాఖ సెక్రటేరియేట్‌కు చేయబడిన అపీల్ చాలా కాలానికి నిరాధార కారణాలపైత్రోసివేయబడింది అతర్వాత న్యాయ విరుద్ధంగాసస్పెన్షన్‌లోనుంచినందుకు హైకోర్టులో రిట్ దాఖల్ చేయబడింది. అంతకు క్రితమే యిట్టి కారణాలపైనే ఆధారపడిన ఒక రిట్‌ను పురాతత్వ శాఖ గుమాస్తా శ్రీ మజ్హర్ రహమాన్ దాఖలుచేశాడు.

ఈ రెండు రిట్‌ల పక్షాన బారిస్టర్ సరోర్ అలీఖాన్ వాదిస్తున్నారు.

బ్రిటన్‌లో ఉద్యోగ సౌకర్యాలు

లండన్, ఏప్రిల్ 21

బ్రిటన్‌లో సివిల్ ఉద్యోగాలలో ఉన్న వారి సంఖ్య ఫిబ్రవరిలో 2,96,95,000కు పెరిగినది. ఫిబ్రవరిలో యీ ఉద్యోగుల సంఖ్య 18,000 పెరిగినది.

నిర్మాణాల పరిశ్రమలో ఉద్యోగుల సంఖ్య 22,000 పెరిగినది. గత సంవత్సరం కిందటికంటే యీసంవత్సరం ఫిబ్రవరిలో 3,85,000 దాకా ఉద్యోగులు ఎక్కువయినారు. పరిశ్రమలను ఇంకా యింకా విస్తృతం చేస్తున్నారని యీ వివరాలను బట్టి విశదమవుతున్నది.

శానిటరీ ఇనస్పెక్టర్ల సర్టిఫికెటు పరీక్షలు

హైదరాబాదు, ఏప్రిల్ 21

ఈసారి జరిగే శానిటరీ ఇనస్పెక్టర్ల సర్టిఫికెటు రెండవ భాగం లిఖిత పరీక్షలు దిగువ పేర్కొన్న తేదీలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నము ఒంటిగంట వరకు జరుగుతాయి:-

26-6-1961 పారిశుద్ధ్యం, పరిశుభ్రత, 27-6-1961 ప్రథమ చికిత్స, వాక్సినేషన్‌తోసహా ప్రివెంటివ్ మెడిసిన్, 28-6-1961 వైటల్ స్టాటిస్టిక్స్‌తోసహా ప్రజారోగ్యము.

మౌఖిక, ప్రత్యక్ష పరీక్షలు ఏ తేదీలలో జరిగేది తరువాత ప్రకటిస్తారు లిఖిత, మౌఖిక, ప్రత్యక్ష పరీక్షలన్నీ కూడా హైదరాబాదు లోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, విశాఖపట్నం లోని ఆంధ్రా వైద్య కళాశాల గుంటూరు వైద్య కళాశాలలో జరుగుతాయి.

ఈ పరీక్షకు కూర్చునే అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లు తెలుపు పట్టికలను పరీక్ష ప్రారంభం కావడానికి మూడు రోజుల ముందు వైద్య కళాశాలలో నోటీసు బోర్డులపై అంటిస్తారు.

ఈ పరీక్షలకు కూర్చునదలిచే ఆంధ్ర ప్రాంతపు అభ్యర్థులు పూర్తి పరీక్ష అంటే మూడు సబ్జెక్టులకైతే రు. 30 లు ఏదైనా ఒక సబ్జెక్టుకైతే రు. 10 లు చొప్పున చెల్లించాల్సి వుంటుంది. తెలంగాణా ప్రాంతపు అభ్యర్థులు మొత్తము పరీక్షకు గానీ లేదా ఏదైనా ఒక సబ్జెక్టుకు గానీ రు. 8.48 న. పై.లను చెల్లించాలి.

ఫీజు మొత్తం రాష్ట్రంలోని ఏదయినా ప్రభుత్వ ట్రెజరీలో XXIVV మెడికల్-మెడిసినలియస్" అనే పద్దుకు జమకట్టి చలాను తీసుకోవాలి. దరఖాస్తుతో పాటు చలాన్ను జోడించి, హైదరాబాద్ ఉస్మానియా వైద్యకళాశాల, విశాఖపట్నం ఆంధ్ర వైద్యకళాశాల, గుంటూరు వైద్య కళాశాలలలో అభ్యర్థి ఎక్కడి నుంచి అయితే పరీక్షకు కూర్చొన దలుస్తాడో ఆ కళాశాల ప్రిన్సిపాలుకు 1961 మే 25వ తేదీవరకు పంపించాలి. ఆ తరువాత వచ్చే దరఖాస్తులను పరిశీలించారు.

ఆహారధాన్యాల నిలవలు

ఆధునిక పద్ధతులను అనుసరించాలని శ్రీ ఎస్. కె. పాటిల్ హితవు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ఆహార ధాన్యాలను నిలవచేయడానికి ఆధునిక గిడ్డంగుల నిర్మాణం, ఆహార ధాన్యాల రిజర్వు నిల్వల సంరక్షణలకు ఒక భారీ కార్యక్రమం వున్నదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న విజ్ఞాన భవనంలో ఆహార ధాన్యాల నిలవ పద్ధతుల జాతీయ గోష్ఠిని ప్రారంభిస్తూ వెల్లడించారు.

గత సంవత్సరం మే నెలలో చేసుకున్న పి. ఎల్. 480 ఒప్పందం క్రింద 40 లక్షల టన్నుల గోధుమ, 10 లక్షల టన్నుల బియ్యం రిజర్వు నిలువలకు లభించగలవనీ, ప్రకృతి వైపరీత్యాలు, పంట నష్టాలు సంభవించినా తట్టుకుని ధరల స్థిరీకరణకు ప్రభుత్వానికి తోడ్పడగలవనీ, గత దశాబ్దంలో మన ఆహార ధాన్యాల పంట నూటికి 80 వంతులు పెరిగినదనీ 1960-61 పంట అంచనా 7 కోట్ల 60 లక్షల టన్నుల నుంచి 7 కోట్ల 80 లక్షల టన్నుల వరకూ వున్నదనీ, అందులో 2 కోట్ల 60 లక్షల టన్నులు మార్కెటుకు రాగలదు. కాబట్టి నిలవ సౌకర్యాలు కల్పించాలని కూడా ఆయన అన్నారు.

ఆధునిక పద్ధతులలో గిడ్డంగుల నిర్మాణానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదనీ, ప్రస్తుతం వున్న నిలవ సౌకర్యాలను మెరుగు పరచగలనీ, రైతులకు అవసరమైన నిలవ సౌకర్యాలను కేంద్ర రాష్ట్రగిడ్డంగుల కార్పొరేషన్లు కల్పిస్తున్నాయనీ, ప్రయివేటువర్గాల వారు కూడా నిలవచేసిన ఆహార ధాన్యాల నాణ్యం తగ్గిపోకుండా చర్యలు తీసుకోవాలనీ, ఆహారధాన్యాలు పురుగు పట్టకుండా యిటీవల తయారుచేసిన తెగుళ్ళనివారణ ఔషధాలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాంనీ, యీ రంగంలో ఆహారశాఖ శిక్షణ సౌకర్యాలను కల్పిస్తున్నదనీ శ్రీ పాటిల్ చెప్పారు. కొన్ని రకాల తృణ ధాన్యాల విషయంలో ప్రపంచాహార సంస్థ నాణ్యప్రమాణాలు నిర్ణయించినదనీ, మన వ్యవసాయ మార్కెటింగు సంస్థ జాతీయవర్గీకరణ విధానాన్ని రూపొందిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ వి. వి. ఘోష్ ప్రతినిధులకు స్వాగతము చెబుతూ, కేంద్ర గిడ్డంగులలోను నిలవలు 22 లక్షల టన్నులు మించివున్నాయనీ, తృతీయ పంచవార్షిక ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 10 కోట్ల టన్నులు కాగా నిలవ సమయంలో నూటికి 5వంతులు పోయినా మొత్తం తరుగు 50 లక్షల టన్నులుండగలదనీ చెప్పారు.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాద్, ఏప్రిల్ 21

బంగారం	143-75
ఆర్నోక్ పీస్‌పులు	141-00
సవరను	95-50
వెండి 100 తు	289-00
చిల్లర	2-44

అనుభవపశువైద్యచింతామణి 700 పేజీలు వెల రు. 10. డాక్టర్ యేలేశ్వర్ శ్రీరాములుగారు 30 సం. లు పరిశోధించి రాశిన గ్రంథము చక్కని చికిత్సలతో ప్రకటించాము. ఈ గ్రంథము రైతుల దగ్గరనున్న పశువుల డాక్టర్లతో పనిలేదు కొలదిప్రతులు మాత్రమే గలవు. అడ్రస్ "పశువైద్య కళాశాల," తెనాలి 2.

నేటి రాత్రి రజతోత్సవముల చేసుకొన్న రమ్యమైన చిత్రము. అంజలి పిక్చర్స్ వారి సువర్ణ సుందరి (తెలుగు) కారణం: అంజలి, వాగేశ్వరరావు. చిత్రా- సికింద్రాబాద్ ఆటలు: 2-30, 6.00, 9-30 గం. —భ్రమియా విడుదల. [Trupix]

8వ సంయుక్త వారం ప్రసాద్ ఆర్టు పిక్చర్సువారి భార్యా భర్తలు

నిర్మాత ఎ. వి. సుబ్బారావు దర్శకత్వం కె. ప్రత్యగాత్మ నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం, గిరిజ, గుమ్మడి, పద్మనాభం. కమల్ రాజేశ్వర్ హైదరాబాద్ సికింద్రాబాద్ 3 ఆటలు: 2-30, 6-00, 9-30. శ్రీనివాస్-వరంగల్. —నవయుగ.

6వ సంయుక్త వారం బి. వి. ఎస్. ప్రొడక్షన్స్ వారి పాపాల భైరవుడు అంజలీదేవి, దేవిక, సంధ్య, బాలాజి, నంబియార్, వీరప్ప. రాహత్ సెలెక్టు ముషీరాబాద్ బొల్లారం ఆటలు: 2-45, 6 15, 9-30 మరియు లక్ష్మి వరంగల్ శ్రీవెంకటలక్ష్మి ఖమ్మం ప్రభాత్ నిజామాబాద్ —పూర్ణా విడుదల.

నేడే సా॥ 3-30 గం॥ విడుదల ఎన్. సి. ఫిల్ము సమర్పించు: ముడ్ ముడ్ కే నా దేఖ్ N.C. FILMS Mud Mud Ke Na Dekh

తా॥ భారత్‌భూషణ్, అనితాగుహ, హెలెన్, కృష్ణకుమారి, తివారి. దర్శకత్వం: రమేష్‌తివారి. సంగీతం: హెన్స్‌రాజ్‌బహల్. లిబర్టీ ప్రకాష్ హైదరాబాద్. మంగళ్‌హాట్. 3-30, 6-30, 9-30 గం. —సుధా పిక్చర్స్ విడుదల. (Trupix)

నేడే మ॥ 2-30 గం॥ గొప్ప విడుదల

మనసును పరవశింపజేసే ఉత్తమ శ్రేణికి చెందిన చిత్రం. వీనులవిందైన సంగీతం, అందమైన నృత్యాలు. బి. ఎ ఎస్. ప్రొడక్షన్స్ వారి చెంచులక్ష్మి (తెలుగు)

తా: అంజలి, వాగేశ్వర్రావు, రంగారావు. మరియు రేలంగి. దర్శకత్వం: బి ఏ. సుబ్బారావు. ప్రభాత్ హైదరాబాద్ నేడు 3 ఆటలు; 2-30, 6-00 మరియు 9-30 గం. (Trupix)

ప్రకటన

చాంద్రాయణ గుట్టలో శ్రీ మైడం వెంకయ్య వర్క్ మైడం మైసయ్యగారికి గల ఇండ్ల నెంబర్లు 8-2.203, 204 (పాత వి) 18-9-208, 2.4 (కొత్త వి) వాటిని వాళ్లయింట్లు కొనుటకు సంప్రదించియున్నారు. పై ఆస్తికి ఎవరికయిన ఏవిధమైన వ్యాయసమ్మతమైన హక్కులు వున్న యెడల అట్టివారు తమ అభ్యంతరములను దిగువ సంతకము చేసిన వారి కార్యాలయమునకు ప్రకటన తేదీ నుండి వారముదినములలోపు అందునట్లు పంపించవలెను. తదుపరి అమ్మకపు రిజిష్టరీ పూర్తి చేయించుకోబడును, తరువాత ఎట్టి అభ్యంతరములు వచ్చినను అంగీకరించబడవు. ఇట్లు

కె. విజయనాథ్ బి. ఎస్. సి. ఎల్ ఎల్ బి అడ్వకేట్, 14- బ్యాచులర్ క్వార్టర్స్ జవహర్ లాల్ నెహ్రూరోడ్. హైదరాబాద్.

ప్రకటన

ది వరంగల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్., వరంగల్

రిజిష్టర్డు నెం. 6257.

ఇందుమూలముగ సమస్త జనులకు తెలియజేయునదేమనగా పై సంఘపు నియమావళి (70) ప్రకారము హైదరాబాద్ సహకార సంఘముల చట్టము (16) 1952 ఫికరా (22)-(2) బి అత్యవసర మహాసభ 1959-60 తేది 30-4-61 ఆదివారం రోజున పగలు గం॥ 10-00 లకు వరంగల్ నందలి పింగిలి ఇండస్ట్రీస్ వారి ఆవరణలో శ్రీ వి. రామచంద్రరెడ్డిగారి అధ్యక్షతన జరుపుటకు నిర్ణయించబడినది. కావున దయచేసి వాటాదారులందరు సకాలమునకు విచ్చేసి మహాసభను విజయవంత మొనర్చగలందులకు కోరుచున్నాము.

ఈ క్రింది అంశములపై చర్చలుజరిగి తీర్మానించబడును.

ఎజండా:-

1. వైదొలగిన సభ్యుల ఎన్నిక.
2. అధ్యక్షుని ఎన్నిక.
3. వార్షిక నివేదిక 1959-60-61.
4. ఆదాయ వ్యయ పట్టిక అంచనాలు 1960-1961
5. సంఘ నియమావళి, సవరణ తీర్మానములు.
6. ఇతర అంశములు అధ్యక్షులవారి అనుమతిలో.

సంఘ కార్యనిర్వాహకవర్గ అనుమతిన
బి. రంగనాయకులు,
కార్యదర్శి.

తి. 18-4-1961.

నోటు:- సవరణ తీర్మానములు.

Amendment of Bye-Law No. 23

BYE-LAW No. 23

1. The aggregate indebtedness of the society whether to non-members or members shall not at the time, exceed 50 times the share capital and the Reserve Fund. However, any sum barrowed from the Co op. Bank or other sources on the security of produce or finished products definitely pledged to and placed in their custody in accordance with the subsidiary bye-laws framed by them for the purpose, shall not be restricted within the said limit of 50 times the paid up share capital and reserve fund.

AMENDMENT TO BE MADE

The maximum borrowing power may be fixed at 8 times its own fund.

BYE-LAW No. 24 (2)

2. The Registrar; Chief Marketing Officer/ Municipal Chairman and the Director of Agriculture Department or their representatives being the Dist. Officers shall be ex-officio members.

"The Registrar or his representative, Agricultural assistant, the MarketSupdt. and the local Municipal Chairman being the Ex-officio members."

AMENDMENT

Resolution to be Passed in M. C. 13-4-'61

3. RESOLUTION:- The pre-dominance of individuals in the society is excessive. Therefore the share [7] [2] [included] capital held by individuals who are not genuine agriculturists may be retired.
This resolution may be included in Bye-Law 7 [1] [2].
4. Bye-Law [33] [d] [2] [included]
In the absence of secretary and a member authorised by the managing committee the managing shall authorise any other member to operate the business of the society.

ముఖ్యగమనిక

వాటాదారులను నిర్ధారణ చేయుటకు, అందునూలమున మహాసభలో పాల్గొను అర్హతను వాటాదారులు పొందుటకుగాను నిరూపణ పత్రములు అధ్యక్ష, కార్యదర్శుల సంతకములతో ముద్రవేసిన పత్రములు నేటినుండి సంఘ కార్యాలయములో ఇవ్వబడును కావున వాటాదారులు పై మహాసభలో పాల్గొనుటకు యిట్టి పత్రములు ముందుగా పొందవలెనని కోరుచున్నాము మహాసభకు ఒక రోజు ముందు అనగా తేది 29-4-61 సాయంత్రం గం॥ 5-00 వరకు పొందవచ్చును తదుపరి యిట్టి పత్రములు యివ్వబడవు. సహకార సంఘములనుండి వచ్చు ప్రతినిధులు తమ ప్రాతినిధ్యపు పత్రములను ఆయా సహకార శాఖాధికారులనుండి రూఢి చేయించుకోవలెను

Edited [illegible] ished by N. Narotham Redd
[illegible] for [illegible] da Publication Ltd Coim[illegible]y
Printig Press Hyderabad (A. P.)